ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


పల్నాడు జిల్లా వార్తలు

5

బుధవారం 13 మార్చి 2024

నిధులు లేవు.. బిల్లులు పెండింగ్.. వెలగని వీధి దీపాలు.. వీధుల్లో అంధకారం.. ఒకవైపు కుక్కలు.. మరోవైపు గోతులతో రాత్రిళ్లు రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్న జనం.. వీధి దీపాలు వెలగకపోవడంతో తరచూ ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. మారుమూల పల్లెలు, శివారు కాలనీల్లో అంధకారం సర్వ సాధారణంగా ఉంటోంది. అయితే గత కొంత కాలంగా పల్లెల్లోని ప్రధాన ప్రాంతాలతో పాటు కొన్ని పట్టణాల్లోనూ చీకట్లు అలుముకుంటున్నాయి. ఇదీ ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా నెలకొన్న పరిస్థితి. పలు పంచాయతీలు నిధులు లేక విద్యుత్ బకాయిలు చెల్లించిన దాఖలాలు లేవు. దీంతో విద్యుత్ శాఖాధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే నిధులు లేకుంటే బకాయిలు ఎలా చెల్లిస్తామని సర్పంచ్‌లు వాపోతున్నారు. కొన్ని గ్రామాలలో శివారు ప్రాంతాలు, కరకట్టలపై జీవనం సాగించేవారికి వీధి దీపాలే వారికి వెలుగు. అవి వెలగకుంటే అంధకారమే. అదేమని అడిగిన వారికి నిధుల కొరత అనే సమాధానం వస్తుంది. ఒక్కో పంచాయతీకి సుమారు రూ.5 లక్షలు పైచిలుకే విద్యుత్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి.

- వెలగని వీధి దీపాలతో చీకట్లు
- రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పంచాయతీలకు భారంగా వీధిలైట్ల నిర్వహణ
- పేరుకుపోయిన బకాయిలు.. విద్యుత్‌శాఖ నోటీసులు
- నిధులు లేనిదే బిల్లుల చెల్లింపులు ఎలా అంటున్న పాలకవర్గాలు





అంధకారంలో గుంటూరు నగరంలో ఓ వీధి

గాఢాంధకారం

మున్సిపాల్టీల్లోనూ చీకట్లే

పంచాయతీల్లోనే కాదు పలు పట్టణాల్లోనూ వీధి దీపాల వెలుగులు అరకొరగానే ఉంటున్నాయి. గతంలో వీధి దీపాలపై పాలకవర్గాలు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపేవి. వీధి దీపాలు వెలగకపోయినా, మరమ్మతులకు గురైనా వెంటనే చర్యలు తీసుకునే వారు. అయితే గత కొంతకాలంగా ఆ పరిస్థితి చాలా మున్సిపాలిటీల్లో లేదు. ఇక శివారు కాలనీలు, విలీన గ్రామాల్లో అయితే అంధకారం అనేది సర్వసాధారణంగా ఉంటోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉదాహరణకు జిల్లా కేంద్రమైన బాపట్ల, గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో అంధకారంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. బాపట్ల పట్టణ నడిబొడ్డున ఉన్న కాలనీల్లో కూడా వీధిలైట్లు వెలగడంలేదు. పట్టణంలోని మూడో వార్డు రాజీవ్‌గాంధీకాలనీలో వీధి లైట్లు వెలగడంలేదు. కాలనీపక్కనే మెడికల్ కళాశాల నిర్మాణం పేరుతో పొలాల మధ్య పెద్దపెద్ద లైట్లు ఏర్పాటు చేశారు. ప్రధానరహదారికి ఇరువైపుల కాంట్రాక్టర్‌కు అనుకూలంగా లైట్లు ఏర్పాటు చేశారు. ఆ సమీపంలోని రాజీవ్‌గాంధీకాలనీలో మాత్రం లైట్లు వెలగవు. దీంతో రాత్రులు పాములు, విషపురుగులు రోడ్లపైకి, ఇళ్ళలోకి వస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. కుక్కలు రాత్రుళ్ళు ఇళ్ళకు వెళ్ళేవారిపై దాడి చేస్తున్నాయి. ఈ విషయమై మున్సిపల్ డీఈ కె.శ్రీనివాసరావును వివరణ కోరగా మున్సిపాలిటీకి లైట్లు రావడంలేదని కొత్తగా ఏర్పాటు చేయాలంటే సాధ్యపడదన్నారు. ఇక గుంటూరు నగరంలో చాలా ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల్లో రాత్రి వేళల్లో అంధకారంలోనే ప్రజలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. నగరంలోని స్తంభాలగరువు, శ్యామలానగర్, రవీంద్రనగర్, ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం, పాత గుంటూరు పరిధిలోని లక్ష్మీనగర్, శుద్ధపల్లిడొంక, యాదవ్ బజార్, ఆలీనగర్, కాకాని రోడ్డులోని మద్దిరాలకాలనీ, గణేష్ నగర్, గడ్డిపాడుతో పాటు రెడ్డిపాలెం, గోరంట్ల, అడవితక్కెళ్ళపాడు, నల్లపాడు, నాయుడుపాలెం, అంకిరెడ్డిపాలెం, లాలుపురం, ఏటుకూరు, బుడంపాడు తదితర విలీన గ్రామాల్లో వీధి దీపాలు వెలగడం గగనంగా ఉంటోంది.



వేమూరు: వెల్లబాడులో పని చేయని విద్యుత్ స్టార్టర్



బాపట్ల మూడోవ వార్డు రాజీవ్‌గాంధీకాలనీలో వీధి లైట్లు వెలగక అంధకారంలో రహదారి.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.23(బుధవారం)

సహారీ (ఉదయం) 5.01 (గురువారం)

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

స్థానిక సంస్థల బాధ్యతల్లో ప్రధానమైనది వీధి దీపాల నిర్వహణ. అయితే నిధుల లేమి కారణంగా వీధి దీపాల నిర్వహణను పంచాయతీలు పట్టించుకోలేకపోతున్నాయి. దీంతో రాత్రిళ్లు వీధులు అంధకారంలో మగ్గిపోతున్నాయి. ఒకవైపు గుంతల రోడ్లు.. శివారు ప్రాంతాల్లో విష సర్పాల సంచారం.. తదితరాల కారణంగా ప్రజలు రోడ్లపైకి రావాలంటే భయపడుతున్నారు. పట్టణాల్లో అయితే గోతల రోడ్లు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయి. పంచాయతీలకు నిధులు చెల్లింపులు లేకపోవడంతో వీధి దీపాల నిర్వహణ భారంగా మారింది. వీధి దీపాలు లేకపోవటంతో రోడ్లన్నీ చిమ్మచీకటితో నిండి కనీసం ఇంటి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చీకట్లు.. విద్యుత్ బిల్లుల పెండింగ్‌లపై అధికారులకు, నాయకులకు చెప్పినప్పటికీ ఉపయోగం ఉండదని భావించిన ప్రజలు, పంచాయతీ పాలకవర్గాలు అడగటమే మానేస్తున్నాయి. నిధుల కొరత వల్ల వీధిలైట్లు ఇచ్చే కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించకపోవటం వల్ల లైట్లు లేక ఏర్పాటు చేయటంలేదు. దీనివల్ల అనేక గ్రామాలలో మచ్చుకొక చోట మాత్రమే లైటు కనిపిస్తున్నది. గతంలో వీధుల్లో ఓ లైటు మాడిపోతే సాయంత్రం లోపు కొత్తది వేసేందుకు పంచాయతీలు సన్నద్ధమయ్యేవి. ఇప్పుడు ఆ పరిస్థితి పల్లెల్లో ఎక్కడా కనిపించడం లేదు. పన్నుల ఆదాయం ఉన్న మేజరు పంచాయతీలు ఎలాగోలా వీధి దీపాల నిర్వహణ చేస్తుండగా మైనరు పంచాయతీల్లో నిర్వహణ కష్టంగా మారింది. లైట్లు వెలగడం లేదని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా నెలల తరబడి మరమ్మతులు చేపట్టలేని దుస్థితిలో పంచాయతీల పాలకవర్గాలు ఉన్నాయి. వీధి దీపాల నిర్వహణ ఆయా పంచాయతీల జనరల్ ఫండ్ నుంచి మాత్రమే వినియోగించాలి. అయితే, అత్యధిక పంచాయతీల్లో జనరల్ ఫండ్లు లేవు. జనరల్ ఫండ్స్ లేని సర్పంచ్‌లు సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేసి, వేరే పనులకు వెచ్చించే నిధుల్లో వాటిని జమ చేసుకుంటున్నట్లు సమాచారం. మరికొందరు ఆ సాహసం చేయలేక వీధి దీపాల జోలికి వెళ్లడంలేదు.

☛ చీరాల నియోజకవర్గం చీరాల, వేటపాలెం పరిధిలో 24 పంచాయతీలు ఉండగా వేటపాలెం మండలం రామన్న పేట పంచాయతీకి మాత్రమే సర్పంచ్, వార్డు సభ్యుల పాలకవర్గం ఉంది. మిగిలిన 23 పంచాయతీల్లో ఎన్నికలు జరగని కారణంగా పాలకవర్గాలు లేవు. దీంతో ఆయా గ్రామాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగక గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు.

☛ రేపల్లె మండలంలోని 28 పంచాయతీల్లో రూ.కోటి 80 లక్షల విద్యుత్ బకాయిలున్నట్లు ట్రాన్స్‌కో ఏడీ భాస్కర్ రావు తెలిపారు. రేపల్లె పట్టణంలో రూ.20 లక్షల విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. నగరం మండలంలో 27 పంచాయతీలకు రూ.3 కోట్లు, చెరుకుపల్లి మండలంలో 16 పంచాయతీలకు రూ.3 కోట్ల 80 లక్షలు, నిజాంపట్నం మండలం 16 పంచాయతీలకు రూ.2.5 కోట్లు బకాయిలున్నాయి. దీంతో బకాయిలు చెల్లించాలని ఆయా పంచాయతీలకు పలుమార్లు నోటీసులు ఇచ్చినా నిధులు లేని కారణంగా కట్టలేమని విద్యుత్ అధికారులకు తేల్చి చెప్తున్నారు. విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తుంటే అధికార పార్టీ నాయకుల జోక్యంతో చేసేది లేక విద్యుత్ అధికారులు నోటీసులతో సరిపెడుతున్నారు.



అద్దంకి: ధేనువకకొండ పునరావస కాలనీ వీధిలైట్లు వెలగక చీకటిగా ఉన్న రోడ్డు

☛ మాచర్ల నియోజకవర్గ పరిధిలో చాలా పంచాయతీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. మరమ్మతులు చేయించేందుకు నిధుల కొరత వెంటాడుతోంది. కారంపూడి మండలంలో 15 పంచాయతీలు ఉండగా పది పంచాయతీల్లో వీధి దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. దీనిపై గట్టిగా ప్రశ్నిస్తే మాకు ఓట్లు వేసి గెలిపించారా అంటూ సర్పంచ్‌లు ఎదురు ప్రశ్న వేస్తున్నారు. దుర్గి మండలంలో 16 పంచాయతీలు ఉండగా దుర్గి, ముటుకూరు, అడిగొప్పుల మినహా ఏ పంచాయతీలో కూడా వీధి దీపాలు వెలగడం లేదు. ఈ మండలంలో రూ.4 కోట్లకు పైగా విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి.

☛ దాచేపల్లి మండలం శ్రీనివాసపురంలో వీధి దీపాలు వెలగక గ్రామస్తులు ఇటీవల ఆందోళన చేశారు. తంగెడ, రామాపురం, మాదినపాడు, కొత్తూరుల్లోనూ వీధి దీపాలు కొరతగానే ఉన్నాయి. గుత్తికొండ, జానపాడు, బ్రాహ్మణపల్లి, తుమ్మలచెరువు, కరాలపాడు గ్రామాలలో వీధి దీపాలు మాడిపోతే కొత్తవి వేసేందుకు నెలల సమయం పడుతుంది. శివారు ప్రాంతాలు, కాలనీలైతే పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది.

☛ పొన్నూరు నియోజకవర్గంలో ఐదేళ్లుగా ఎల్‌ఈడీ లైట్ల నిర్వహణను ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. వీధి దీపాలకు విద్యుత్ పరికరాల మార్పులకు స్థానిక ప్రజాప్రతినిధులు టెండర్లు దక్కించుకుని నిధులు గోల్‌మాల్ చేశారనే ఆరోపణలున్నాయి. పొన్నూరు మండల పరిధిలోని చింతలపూడి వంటి గ్రామంలో ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలగక నెలలు గడుస్తున్నాయి.

నాడు వద్దన్నారు.. నేడు బిల్లులు ఇమ్మన్నారు..

వీధి దీపాల నిర్వహణ టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) సంస్థకు అప్పగించింది. ఎల్‌ఈడీ లైట్లను అమర్చడంతో పాటు పదేళ్ల వాటి నిర్వహణ కూడా ఆ సంస్థే చేపట్టింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రభుత్వం ఆ సంస్థకు నిర్వహణ ఖర్చులు చెల్లించలేదు. పైగా వీధి దీపాల నిర్వహణ బాధ్యతల నుంచి ఆ సంస్థను తప్పించింది. దీంతో గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ పంచాయతీలకు భారంగా మారింది. పైగా పంచాయతీలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత ఖాతాలకు జమ చేసుకుంటుంది. దీంతో ఆదాయం లేని పంచాయతీల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, రక్షిత మంచి నీటి పథకాల నిర్వహణ, సిబ్బంది వేతనాల చెల్లింపు ఇబ్బందిగా మారింది. అయితే రెండేళ్ల క్రితం వీధి దీపాల నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకున్న ఈఈఎస్ఎల్ సంస్థకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లింపులు చేయాలని పంచాయితీలకు ఇటీవల పంచాయతీరాజ్ కమిషనర్ నుంచి ఉత్తర్వులు అందాయి. రెండేళ్లుగా పంచాయతీలే దీపాల నిర్వహణ చేసుకుంటుండగా ఇప్పుడు ఆ సంస్థకు నిధులు చెల్లింపులు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆశ్చర్యంతో పాటు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే కొన్నిచోట్ల పగలు కూడా వీధి దీపాలు వెలుగుతున్నాయి. సరైన రీతిలో నిర్వహణ చేపట్టి వీధిదీపాలు ప్రతిరోజు రాత్రివేళల్లో సక్రమంగా వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పేరు మార్చి పట్టించుకోవడం లేదు

విద్యుత్ బిల్లుల భారం తగ్గించుకునే క్రమంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రన్న కాంతి పథకం ద్వారా ఎల్‌ఈడీ వీధి దీపాలను సరఫరా చేశారు. ఎల్‌ఈడీ లైట్లు కాంతులు వెదజల్లడంతో పాటు బిల్లుల భారం తగ్గడంతో ఈ పథకంపై సర్వత్రా హర్షంవ్యక్తమైంది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్‌ఈడీ దీపాల గురించి పట్టించుకోలేదు. పల్లెల్లో ఎల్‌ఈడీ లైట్ల వెలుగులు మూణ్నాళ్ల ముచ్చటగా మారాయి. జగనన్న పల్లె వెలుగుగా పేరు మార్చినప్పటికీ నిధుల కొరతతో గ్రామాల్లో వీధిలైట్ల ఏర్పాటు అంతంత మాత్రంగా ఉంది. సచివాలయాల్లో ఎనర్జీ అసిస్టెంట్లకు వీధిదీపాల బాధ్యత అప్పగించినప్పటికీ నిధుల కొరతతో వారు ఏమీ చేయలేకపోతున్నారు. ఎల్‌ఈడీ బల్బుల ప్రాజెక్టు నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. మండల కేంద్రాలు, మేజర్‌పంచాయతీల్లో తప్ప శివారు గ్రామాల్లోని వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ లైట్లు మరమ్మతులకు గురైతే సరిచేసే వారే లేరు. ఆదాయం ఉన్న పంచాయతీల్లో కొందరు ఎల్‌ఈడీ బల్బులను కొనుగోలు చేసి అమర్చుకుంటుండగా మైనర్ పంచాయతీల్లో ఆదాయం లేక సాధారణ బల్బులనే వాడుతున్నారు.



గుంటూరులో ఓ వీధిలో వెలగని వీధి దీపాలు



మెరిట్ మాయ

- బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో అవకతవకలు
- అనర్హులకు ఉద్యోగాలు.. అర్హులకు అన్యాయం
- ఎక్కువ మార్కులు వచ్చినట్లు సర్టిఫికెట్లు సృష్టి
- అక్రమాల్లో దరఖాస్తు చేసుకున్న ఓ అభ్యర్థిదే కీలకపాత్ర
- ఓ ముఖ్య అధికారిని తప్పుదారి పట్టించిన అక్రమార్కులు

గుంటూరు సిటీ, మార్చి 12: మెరిట్ ప్రాతిపదికన జరగాల్సిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో భారీగా అవకతవకలు జరిగాయి. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో బోగస్ సర్టిఫికెట్లు హల్‌చల్ చేశాయన్న ఆరోపణలున్నాయి. అధిక మార్కుల కోసం కొందరు అభ్యర్థులు అడ్డదారులు తొక్కడంతో అరు లైన వారికి నష్టం జరిగింది. ఈ వ్యహారంలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి కీలక పాత్ర పోషించి అక్రమాలకు తెరలేపినట్లు ఆరోపణలున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా సాగిన ఈ వ్యవహారంలో కొందరు జిల్లాస్థాయిలోని ఓ ముఖ్య అధికారిని కూడా తప్పుదారి పట్టించినట్లు సమాచారం. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు 22 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి గత ఏడాది మార్చి 25న నోటిఫికేషన్ విడుదలైంది. అటెండర్ ఉద్యోగానికి ఏడో తరగతి అర్హతగా ఉండగా, మార్కుల ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. దీంతో అభ్యర్థులు అధిక మార్కుల కోసం అడ్డదారులు తొక్కారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన చాలామందికి ఏడో తరగతిలో 300 లోపు మార్కులు మాత్రమే వచ్చాయి. ప్రైవేటు పాఠశాలలో చదివిన వారికి మాత్రమే 400కిపైగా మార్కులు వచ్చాయి. దీంతో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దొంగ సర్టిఫికెట్లు కోసం ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఎప్పుడో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు కూడా ప్రైవేటుగా చదివినట్లు సర్టిఫికెట్లు పుట్టించారు. ఉదాహరణకు దుగ్గిరాల ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఓ అభ్యర్థి అక్కడ ఏడో తరగతి లో కేవలం 300 లోపు మార్కులే సాధించారు. అయితే ఆ అభ్యర్థి తాను ప్రైవేటుగా చదివి 400 మార్కులు సాధించినట్లు చూపారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఇదే రీతిలో వక్ర మార్గంలో సర్టిఫికెట్లు తెచ్చినట్లు తెలుస్తోంది. మెరిట్‌లిస్ట్ రూపకల్పనలో అర్హులైన అభ్యర్థులు పూర్తిగా వెనుకబడి పోయారు. ప్రైవేటు పాఠశాలలో చదివినట్లు సర్టిఫికెట్లు తెచ్చుకున్న వారు అర్హత పొందారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలోనూ అక్రమాలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. డిగ్రీలో 75 శాతం మార్కులు వచ్చిన వారిని కాదని, కేవలం 60 శాతం మార్కులు వచ్చిన వారికి ఉద్యోగాలు దక్కినట్లు ఆరోపణలున్నాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా, పెద్దవయస్సు వారిని పక్కన పెట్టేసి, చిన్న వయసు వారికి ఎంపికలో పెద్ద పీట వేశారని తెలుస్తుంది.

అభ్యర్థే రింగు లీడర్?

ఏడో తరగతి ప్రైవేటుగా చదివినట్లు చూపి ఉద్యోగం పొందిన ఓ అభ్యర్థి ఈ మొత్తం వ్యవహారంలో కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది. అక్రమ మార్గంలో ఉద్యోగం పొందిన ఆరుగురు అభ్యర్థుల వద్ద ఇదే వ్యక్తి ఒక్కొక్కరి నుంచి సుమారు రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. అధిక మొత్తంలో అప్పజెప్పిన వారికి ఇరిగేషన్, వ్యవసాయశాఖ, మున్సిపాలిటీ, ఖజానా శాఖల్లో ఉద్యోగాలు ఇప్పించినట్లు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. వసూలు చేసిన సొమ్మును అతడు కొందరు అధికారులకు పంపిణీ చేశారన్న ఆరోపణలున్నాయి. మొదట్లో సర్టిఫికెట్లు అసలివా, నకిలీవా అన్నదానిపై విచారణ జరిపించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. కొంత విచారణ జరిగినా జరగాల్సిన అక్రమాలు జరిగిపోయాయి. ఈ మొత్తం వ్యహారంపై విచారణకు ఆదేశించి చర్యలు చేపట్టాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు.

- చిలకలూరిపేట వైసీపీ సమన్వయకర్తగా కావటి మనోహర్ నాయుడు
- అధిష్ఠానం నిర్ణయంపై నియోజకవర్గంలో తీవ్రవ్యతిరేకత
- చిలకలూరిపేట టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలని నేతల డిమాండ్
- మంత్రి రజనీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన రాజేష్‌నాయుడు
- ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికు ఝలక్.. ప్రభుత్వ విప్‌గా తొలగింపు



మల్లెల స్థానంలో.. మనోహర్

జంగాకు ఝలక్

వైసీపీ అధిష్ఠానం ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి ఝలక్ ఇచ్చింది. ప్రభుత్వ విప్ పదవి నుంచి ఆయనను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొంతకాలంగా వైసీపీపై జంగా తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. పార్టీని వీడి టీడీపీలో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయనను విప్ పదవి నుంచి తొలగించింది.

చిలకలూరిపేట, నరసరావుపేట, గుంటూరు(ఆంధ్రజ్యోతి), మార్చి 12: ఇక ఎవరి సీట్లు మారవు.. ఇప్పటి వరకు ప్రకటించిన వారిలో మార్పులు ఉండవు.. అందరూ జాగ్రత్తగా పని చేసుకోండి.. అని గతంలో వైసీపీ అధినేత, సీఎం జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందుకు విరుద్ధంగా మార్పులు జరుగుతూనే ఉన్నాయి. ఈ మార్పులకు కొనసాగింపుగా తాజాగా పల్నాడు జిల్లా పరిధిలోని చిలకలూరిపేట చేరింది. చిలకలూరిపేట సమన్వయకర్త పదవి నుంచి మల్లెల రాజేష్‌నాయుడ్ని తొలగిస్తూ మంగళవారం వైసీపీ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంపై పార్టీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. చిలకలూరిపేట నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా ఎదిగిన విడదల రజినీ మళ్లీ ఇక్కడ గెలిచే పరిస్థితి లేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి గతంలోనే మార్చిన విషయం తెలిసిందే. అనంతరం మంత్రి రజినీ ఆశీస్సులతో చిలకలూరిపేటకు చెందిన మల్లెల రాజేష్ నాయుడుకు సమన్వయకర్తగా వైసీపీ అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది. ఆయనకే చిలకలూరిపేట టికెట్ ఖాయమని ఇటీవల సాధికార బస్సుయాత్ర సందర్భంగా విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో కొంతకాలంగా రాజేష్ నాయుడు నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటూ వచ్చారు. అధికారిక కార్యక్రమాల్లో ఇన్‌చార్జి హోదాలో కూడా ఆయన పాల్గొన్నారు. అయితే అకస్మాత్తుగా రాజేష్‌నాయుడ్ని మార్చబోతున్నారంటూ ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే మంత్రి రజిని, రాజేష్ నాయుడు ఎడమొహం పెడమొహంగా ఉంటున్నారు. ఈలోగా మంత్రి అంబటి రాంబాబును చిలకలూరిపేటకు అభ్యర్థిగా పంపిస్తున్నారంటూ కూడా వార్తలు వెలువడ్డాయి. అయితే తాజాగా రాజేష్‌నాయడు విషయంలో అధిష్ఠానం తన నిర్ణయాన్ని మార్చుకుంది. ఆయన స్థానంలో గుంటూరు నగర మేయర్ కావేటి మనోహర్‌నాయుడుని నియమిస్తూ మంగళవారం రాత్రి పార్టీ ప్రకటన విడుదల చేసింది. దీనిపై చిలకలూరిపేట నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల నుంచి తీవ్రవ్యతిరేకత వ్యక్తమవుతోంది.

చిలకలూరిపేట వైసీపీలో రచ్చరచ్చ..

మంగళవారం మధ్యాహ్నం నుంచి చిలకలూరిపేటలో టిక్కెట్ రచ్చ తారాస్థాయికి చేరింది. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే దీనికి చెక్ పెట్టేందుకే రాజేష్‌నాయడుని తొలగించి నియోజకవర్గ సమన్వయకర్తగా హడావుడిగా కావటి మనోహర్‌నాయుడు పేరును వైసీపీ ప్రకటించింది. అయితే అంతకముందే మల్లెలను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ నాయకులు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు రాజీనామాలకు సిద్ధమయ్యారు. అధిష్ఠానం తన నిర్ణయాన్ని మార్చుకోకుంటే తాము పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. మల్లెల కూడా అధిష్ఠానం నిర్ణయంపై మండిపడుతున్నారు. చిలకలూరిపేట టిక్కెట్ స్థానికులకే ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. కావటి ఎందుకు రజనీనే ఇక్కడ నుంచి పోటీ చేస్తే తమ సత్తా ఏమిటో చాటుతామని క్యాడర్ హెచ్చరిస్తోంది. మంత్రి రజనీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తనకు టిక్కెట్ ఇప్పిస్తానని ఆమె రూ.6.50 కోట్లు కాజేసిందని ఆరోపించారు. తనకు ఇవ్వని పక్షంలో మర్రి రాజశేఖర్‌కు టిక్కెట్ ఇవ్వాలని పార్టీ పెద్దలకు ఆయన సూచించారు. మర్రికి టిక్కెట్ ఇస్తే తాను ఆయన తరపున రూ.20 కోట్లు ఖర్చు చేస్తానని ప్రకటించారు. రాజేష్‌నాయుడికి టిక్కెట్ ఇవ్వాలన్న డిమాండ్ నియోజకవర్గంలో అంతకంతకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్త ఒకరు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయగా పక్కన ఉన్న వారు అడ్డుకున్నారు. కావటిని సమన్వయకర్తగా అంగీకరించబోమని పార్టీ శ్రేణులు తేల్చి చెబుతున్నాయి. రాజేష్‌నాయుడుకు టిక్కెట్ ఇవ్వక పోతే చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిలర్లు రాజీనామా చేస్తారని వారి తరపున కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మంగళవారం ప్రకటించారు. మున్సిపాలిటీలోని 30 మంది కౌన్సిలర్లు ఇప్పటికే రాజీనామా విషయమై ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. ఒకటి రెండు రోజుల్లో రాజేష్‌నాయుడు సీటు విషయమై స్పష్టమైన ప్రకటన రాని పక్షంలో రాజీనామాకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇక్కడి ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకోకుండా పార్టీ అధిష్ఠానం వేరొక అభ్యర్థిని పోటీలో పెట్టాలనుకోవడం సరైన నిర్ణయం కాదని ఆయన తెలిపారు.

టీడీపీ కార్యకర్తలపై వైసీపీ మూకల దాడి

- నరసరావుపేటలో రాళ్లు.. సీసాలతో రెచ్చిపోయిన వైసీపీ కార్యకర్తలు
- దాడిలో ఐదుగురికి గాయాలు



బాధితుడ్ని పరామర్శిస్తున్న డాక్టర్ అరవిందబాబు



అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

మెయిన్‌లో..

దిక్సూచి DIKSUCHI

ఎగ్జామ్ టిప్స్



భవిష్యత్తుకు బాటలు వేసే బోర్డు పరీక్షల్లో మొదటిది టెన్త్ ఎగ్జామ్. అన్ని పరీక్షల మాదిరిగానే ఇదీ ఒకటి. అయితే ఈ పరీక్ష కెరీర్‌ను నిర్దేశిస్తుంది, అందుకు అవకాశాలను మెరుగుపరుస్తుంది. అసలు పరీక్ష అంటేనే విద్యార్థుల్లో ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. పేషెన్స్, కమిట్‌మెంట్‌తో ఒత్తిడిని అధిగమించాలి. బోర్డు ఏదైనప్పటికీ టెన్త్ పరీక్షలకు సంబంధించిన వ్యూహం ఈ విధంగా ఉంటే పర్ఫార్మెన్స్ మెరుగ్గా ఉంటుంది.

పదిలో పదికి పదునైన వ్యూహం

డెఫినెట్

'హ్యాంగింగ్ ఫ్రూట్స్'. చెట్టుకింద నిలబడి చేతికి అందిన పండ్లను తెంపుకోవడం. పరీక్ష సమీపిస్తున్న ఈ సమయంలో కచ్చితంగా, ఉజ్జాయింపుగా, వచ్చే అవకాశం అంటూ విడగొట్టుకుని స్టడీ చేయడం అన్నమాట. పరీక్షలు అంటే పుస్తకంలోని మొదటి నుంచి చివరి పేజీ వరకు అన్నింటిని నేర్చుకోవాల్సిన అవసరం ఉండదు. ఇక్కడ ఎగ్జామ్ బ్లూప్రింట్‌కు బదులు మార్కుల స్కీమ్‌లో కచ్చితత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది ఎలా పనిచేస్తుందంటే, మొదట చాప్టర్లు అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించాలి. వీటిలో ఎగ్జామినర్ల కంటిలో పడేవి కొన్ని ఉంటాయి. వాటి జాబితాను సిద్ధం చేసుకోవాలి. అలా ప్రశ్నలు తప్పకుండా అడిగే చాప్టర్లు ఏవీ అన్నది తెల్సుకోవాలి. ఉదాహరణకు కార్బన్ అండ్ ఇట్స్ కాంపౌండ్ - మళ్ళీ అందులో కెమికల్ ప్రాపర్టీస్ లేదా సోప్ యాక్షన్ మెకానిజం; ట్రయాంగిల్స్ - బీపీటీ/ థేలస్ థీరమ్ ప్రూఫ్, పైథాగరస్ థీరమ్ వంటివి తీసుకోవాలి.మార్కులకు వీలు కల్పించే చాప్టర్లు అన్నింటినీ ప్రతి సబ్జెక్టు నుంచి గుర్తించాలి. ఆపై కాన్ఫిడెన్స్ ఉన్న వాటితో ప్రిపరేషన్ మొదలుపెట్టుకోవాలి.

పొమొడొరొ (పీఓఎంఓడీఓఆర్ఓ) టెక్నిక్

ఇదో టైమ్ మేనేజ్‌మెంట్ టెక్నిక్. ఇది బాగా పనిచేస్తుంది. ఉన్న సమయం, అవసరమైన వేగానికి మధ్య సమన్వయానికి తోడ్పడుతుంది. ఈ పద్ధతిలో అతి పెద్ద చాప్టర్‌ను చిన్న చిన్న ముక్కలుగా విభజించుకుని ప్రతి దానికి అర్ధ గంట నుంచి గంట సేపు సమయం కేటాయించుకోవాలి. మధ్యలో అయిదు - పది నిమిషాల బ్రేక్‌తో కనీసం రెండు సార్లయినా రిపీట్ చేసుకోవాలి. తదుపరి కనీసం అరగంట సేపు బ్రేక్ తీసుకోవాలి. అలా టైమ్ నిర్దేశించుకోగలిగితే అనుకున్న సమయంలోనే టాస్క్ పూర్తవుతుంది. అదే ముందు మరింత ప్రొడక్టివ్‌గా రూపొందుతుంది. తద్వారా టైమ్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ పెరుగుతాయి.

నెమొనిక్స్

సెల్ఫ్ నోట్స్‌లోని అందాన్ని గుర్తించాలి. సొంతంగా రూపొందించుకున్న నోట్స్ మైండ్‌కు కనెక్ట్ అవుతుంది. అంతకు మించి స్టోర్ అవుతుంది. మళ్ళీ జ్ఞాపకం చేసుకోవడం కూడా సులువు. ట్రిగ్నామెట్రీ, జెనెటిక్స్, కార్బన్ అండ్ ఇట్స్ కాంపౌండ్స్ వంటి టాపిక్స్‌ను రివిజన్ చేసేందుకు కూడా ఈ టెక్నిక్ బాగా ఉపయోగపడుతుంది. డయాగ్రమ్స్, ఫ్లోచార్టులు/షార్ట్‌కట్స్, నెమోనిక్స్(గుర్తుంచుకునే విధంగా చదువుకునే విధానం)తో రూపొందించుకున్న సమాచారాన్ని మర్చిపోవడం కుదరదు. ఈ పద్ధతి విద్యార్థిలో భయాన్ని తగ్గిస్తుంది. అదే సమయంలో ప్రిపరేషన్‌కు సంబంధించి వేగం పెరుగుతుంది. ఉదాహరణకు ప్లీజ్ స్టాప్ కాలింగ్ మి ఎ కేర్‌లెస్ జీబ్రా(Please Stop Calling Me A Careless Zebra) పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, అల్యూమినియం, కార్బన్, జింక్ - ఇది కెమిస్ట్రీ రియాక్టివిటీ సిరీస్ ఆర్డర్. ఇదే గుర్తుంచుకునేందుకు ఏర్పాటు చేసుకున్న విధానం - నెమోనిక్స్). ఇలాంటి బండ గుర్తులను టీచర్లు కూడా చెబుతారు. కొందరు విద్యార్థులు తమకు తాము రూపొందించుకుంటారు. సులువుగా గుర్తుంచుకునేందుకు ఇంకా బాగా చెప్పాలంటే అస్సలు మర్చిపోకుండా ఉండేందుకు ఇలాంటి టెక్నిక్స్ ఉపయోగపడతాయి.

పాత ప్రశ్నపత్రాలు

కొన్ని టాపిక్స్ చాలా కష్టం అనిపిస్తాయి. ఒకపట్టాన కొరుకుడు పడవు. పైపెచ్చు వీటి నుంచి కనీసం ఇరవై నుంచి ఇరవై అయిదు మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. అప్పుడు ఏమి చేయాలి, ఆ మార్కులను ఎలా పొందాలి అన్నది ప్రశ్న. వరల్డ్ ఆఫ్ లివింగ్(సైన్స్), ఆల్జీబ్రా (మేథ్స్) చాలా మందికి కష్టం. ఇక్కడ స్కోర్ కోసం మొదట పాత ప్రశ్నపత్రాలను తిరగేయాలి. తద్వారా తరచూ అడుగుతున్న ప్రశ్నలను తెలుసుకోవాలి. వాటిని ప్రిపేరైతే చాలు, కష్టం అనిపించే టాపిక్స్‌లోనూ మంచి స్కోరింగ్‌కు అవకాశం ఉంటుంది.

బ్లండర్ నోట్స్

ప్రిపరేషన్‌లో ఎక్స్‌లెన్స్ కోసం ఇదో పద్ధతి. చేసిన తప్పులను ఒక దగ్గర రాయాలి. దీన్నే 'బ్లండర్ నోట్స్' అంటారు. చేసిన తప్పు, కరెక్ట్ చేసుకున్న విధం పరీక్షలో ఒక ప్రశ్నకు జవాబు రాస్తున్నప్పుడు గుర్తుకు వస్తే చాలు. ఆటోమేటిక్‌గా కరెక్ట్‌గా జవాబు రాయడానికి దోహదపడుతుంది. ఒక రకంగా ఇది ఎర్రర్ ఫ్రీ సొల్యూషన్. తప్పిదాల నుంచీ నేర్చుకోవడంగానూ చెప్పుకోవచ్చు. అసలు ఫన్ లేకుండా మార్కులు వస్తాయనుకోవడమే తప్పు. సమయాన్ని సరిగ్గా సద్వినియోగం చేసుకుంటే సరిపోతుంది. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో చక్కగా గడపాలి. ఆ సమయంలో ఆనందంగా ఉండేలా చూసుకుంటే మరింత ఉత్సాహంగా ఉండగలుగుతారు. ఆరోగ్యంపై కూడా దృష్టిసారించాలి. అన్నింటికి ప్రాధాన్యం ఇస్తూ, చదువుకోవడంలో మమేకం కావాలి. అలా పరీక్షలు రాసేందుకు సన్నద్ధమైతే చాలు, మొత్తం ఎపిసోడ్ ఫలితాన్నిచ్చేదిగా మారుతుంది. సదా నేర్చుకోవడమే సరైన పద్ధతి.

- మానికా గౌతమ్

నోటిఫికేషన్స్

టీఎస్ పీఈ సెట్

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి(టీఎస్‌సీహెచ్‌ఈ)- 'తెలంగాణ స్టేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్(టీఎస్ పీఈసెట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిని కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ నిర్వహిస్తోంది. ఈ టెస్ట్ ద్వారా రెండేళ్ల వ్యవధిగల బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ/ప్రైవేట్/అనుబంధ కళాశాలల్లో అడ్మిషన్స్ ఇస్తారు.

అర్హత: బీపీఈడీ కోర్సులో ప్రవేశానికి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అభ్యర్థుల వయసు 2024 జూలై 1 నాటికి 19 ఏళ్లు నిండి ఉండాలి.

- డీపీఈడీ కోర్సులో ప్రవేశానికి ఏదేని గ్రూప్‌తో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

టీఎస్ పీఈ సెట్ వివరాలు: ఇందులో రెండు పార్ట్‌లు ఉంటాయి. మొదటి పార్ట్‌లో ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ ఉంటుంది. దీనికి 400 మార్కులు కేటాయించారు. పురుషులకు 100 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు, 6 కేజీల పుట్టింగ్ ద షాట్, లాంగ్ జంప్/హై జంప్; మహిళలకు 100 మీటర్ల పరుగు, 400 మీటర్ల పరుగు, 4 కేజీల పుట్టింగ్ ద షాట్, లాంగ్ జంప్/హై జంప్ ఉంటాయి. ఒక్కో ఈవెంట్‌కు 100 మార్కులు నిర్దేశించారు. రెండో పార్ట్‌లో స్కిల్ టెస్ట్ ఉంటుంది. బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, క్రికెట్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నిస్, వాలీబాల్ క్రీడల్లో ఒకదానిలో అభ్యర్థి క్రీడానైపుణ్యాన్ని పరీక్షిస్తారు. దీనికి 100 మార్కులు ఉంటాయి. హార్ట్ సంబంధిత సమస్యలు ఉన్నవారు, గర్భిణులు ఈ టెస్ట్‌లలో పాల్గొనడానికి అనర్హులు.

- **ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.900; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** మార్చి 14 నుంచి
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 15
- **ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, స్కిల్ టెస్ట్ తేదీలు:** జూన్ 10 నుంచి 13 వరకు
- **వెబ్‌సైట్:** pecet. tsche.ac.in

ఏపీ ఈఏపీ సెట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(ఏపీఎస్‌సీహెచ్‌ఈ)- ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీ ఈఏపీసెట్) 2024 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీనిని కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టీయూకే) నిర్వహిస్తోంది. ఈ టెస్ట్‌ను 'ఇంజనీరింగ్'; 'అగ్రికల్చర్ & ఫార్మసీ' స్ట్రీమ్‌లలో నిర్వహిస్తారు. వీటి ద్వారా ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, బీటెక్ (డెయిరీ టెక్నాలజీ/అగ్రికల్చర్ ఇంజనీరింగ్/ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), బీఎస్సీ(అగ్రికల్చర్/హార్టికల్చర్), బీవీఎస్సీ అండ్ ఏహెచ్, బీఎఫ్ఎస్సీ, బీఫార్మసీ, ఫార్మాడీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ(సీఏ&బీఎం) ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. అభ్యర్థులు సాధించిన ర్యాంక్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, అనుబంధ ప్రొఫెషనల్ కళాశాలల్లో అడ్మిషన్స్ ఇస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష సిలబస్, మోడల్ పేపర్‌ల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

అర్హత: కనీసం 45శాతం మార్కులతో మేథమెటిక్స్/బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఇంజనీరింగ్ డిప్లొమా/ఒకేషనల్ కోర్సు(ఇంజనీరింగ్, టెక్నాలజీ) పూర్తిచేసినవారు; ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

ఏపీ ఈఏపీ సెట్ వివరాలు: దీనిని ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు ఉద్దేశించిన పరీక్షలో మొత్తం 160 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. మేథమెటిక్స్ నుంచి 80, ఫిజిక్స్ నుంచి 40, కెమిస్ట్రీ నుంచి 40 ప్రశ్నలు అడుగుతారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్‌లో కూడా 160 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. బోటనీ నుంచి 40, జువాలజీ నుంచి 40, ఫిజిక్స్ నుంచి 40, కెమిస్ట్రీ నుంచి 40 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. ప్రశ్నలను ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో ఇస్తారు. ఈ టెస్ట్‌లో అర్హత పొందాలంటే కనీసం 25 శాతం మార్కులు రావాలి.

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.600; బీసీ అభ్యర్థులకు రూ.550; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 15
- **ఏపీ ఈఏపీ సెట్ తేదీ:** ఇంజనీరింగ్ అభ్యర్థులకు మే 13 నుంచి 16 వరకు; అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ అభ్యర్థులకు మే 17 నుంచి 19 వరకు
- **వెబ్‌సైట్:** cets.apsche.ap.gov.in

SCHOLARSHIP ALERT

The Cadence Scholarship Program

Description: Cadence Design Systems Private Limited & Concern India Foundation invites applications from students pursuing undergraduate or postgraduate courses in the Delhi NCR, Bangalore, Pune, or Ahmedabad regions to continue their education.

Eligibility: Open to applicants residing and studying in Delhi NCR, Bangalore, Pune, or Ahmedabad (Indian nationals only) pursuing under graduate and postgraduate courses.

Prizes & Rewards: Financial support for key educational expenses

Last Date to Apply: 30-05-2024 *Application mode:* Online only

Short Url: www.b4s.in/aj/TCSP4

National AIDS Control Organisation (NACO) Internship Programme

Description: National AIDS Control Organisation (NACO) Internship Programme 2024 is an opportunity offered by the Ministry of Health & Family Welfare, Government of India for students pursuing undergraduate, postgraduate, M.Phil and Ph.D. degree courses in various disciplines.

Eligibility: Open for Indian nationals pursuing undergraduate, postgraduate, M.Phil, and Ph.D. degree courses in specified disciplines.

Prizes & Rewards: A monthly stipend of 8,000 and a completion certificate

Last Date: Round The Year

Application mode: via post or email at: Deputy Secretary National AIDS Control Organisation (NACO) 9th Floor, Chandralok Building, 36, Janpath, New Delhi – 110001

Email ID: naco.internship@gmail.com

Short Url: www.b4s.in/aj/NACO1

National Institute of Public Cooperation and Child Development Internship

Description: National Institute of Public Cooperation and Child Development Internship 2024 is an opportunity offered by the National Institute of Public Co-operation and Child Development (NIPCCD), New Delhi, for postgraduate and research students. This programme aims to familiarise interested and motivated students with the overall process of training and research in Women & Child Development schemes and programs.

Eligibility: Open for postgraduate or research students pursuing studies at various universities and recognized research institutes.

Prizes & Rewards: A monthly honorarium of up to 5,000 and other incentives

Last Date to Apply: 31-03-2024

Application mode: via email or post to: NIPCCD, Coordination Unit, 5 Siri Institutional Area, Hauz Khas New Delhi - 110016

Email ID: pu-nipccd@gov.in

Short Url: www.b4s.in/aj/NIPC1

buddy4study.com

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ufslBeNలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

చాణక్యుడు, చంద్రగుప్తుడిని కలిపితే చిరంజీవి



చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం "షరతులు వర్తిస్తాయి". కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించారు. నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. "షరతులు వర్తిస్తాయి" సినిమా ఈ నెల 15న థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హీరో ప్రియదర్శి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లో మంగళవారం ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శి మాట్లాడుతూ "మనం ఇవాళ తెరపై చాలా సూపర్ హీరోస్‌ను చూస్తున్నాం. ఈ సినిమాలో ఓ మిడిల్ క్లాస్ వారియర్ పోరాటాన్ని చూపిస్తున్నారు" అని అన్నారు. దర్శక నిర్మాత మధుర శ్రీధర్ మాట్లాడుతూ "ఇప్పటివరకు రిలీజైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే ఈ సినిమాను నిజాయితీగా తెరకెక్కించారని తెలుస్తోంది" అని చెప్పారు. దర్శకుడు వేణు ఊడుగుల మాట్లాడుతూ "ప్రపంచంలో తెలుగువాళ్లు ఎక్కడ ఉన్నా వారి జీవితంలో జరిగిన సందర్భాలను ఈ కథతో రిలేట్ చేసుకుంటారు" అని అన్నారు. హీరో చైతన్య రావు మాట్లాడుతూ " ఇది మా అందరి కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది. నా క్యారెక్టర్‌కు చిరంజీవి అనే పేరు పెట్టినప్పటి నుంచి భయమూ, భక్తితో నటించాను" అని అన్నారు. ఈ చిత్ర దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ "నన్ను నమ్మే నలుగురు వ్యక్తులు చెప్పిన మాటలను పాటిస్తూ ఈ సినిమాను రూపొందించాను. థియేటర్స్‌కు వెళ్లి సినిమా చూడండి, మీ డబ్బులు, టైమ్ వృథా కావు" అని అన్నారు. నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు మాట్లాడుతూ "ఈ సినిమాలో హీరో క్యారెక్టర్ చాణక్యుడిని, చంద్రగుప్తుడిని కలిపితే ఎలా ఉంటుందో అలా ఉంటుంది" అని అన్నారు. హీరోయిన్ భూమి శెట్టి మాట్లాడుతూ "ఈ సినిమా మన జీవితాలకు అద్దం పట్టేలా ఉంటుంది" అని చెప్పారు.

దేశం కోసం 'రజాకార్' తీశా

గూడూరు నారాయణరెడ్డి

'నా శేషజీవితంలో ఏదో ఒక మంచి పని చేయాలి. చరిత్రలో నిలిచిపోవాలి. చరిత్రను సినిమాగా తీసి ఈ సమాజానికి తెలియజేయాలని అనుకున్నా. అందుకే హై క్వాలిటీతో రూ. 50 కోట్ల బడ్జెట్‌తో 'రజాకార్' సినిమా తీశా. నా దేశం కోసం, దేశప్రజల కోసం ఈ సినిమా తీశా' అన్నారు గూడూరు నారాయణరెడ్డి. ఆయన నిర్మించిన 'రజాకార్' చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మీడియాకు చిత్ర విశేషాలు వెల్లడిస్తూ ' రెండేళ్ల క్రితం నేను తిరుపతిలో ఉన్నప్పుడు నాకు ఈ సినిమా చేయాలనే ఆలోచన వచ్చింది. నా ఇష్ట దైవం వేంకటేశ్వరుడు ఈ సినిమా తీయమని నాతో చెప్పాడనిపించింది. వెంటనే దర్శకుడు యాటా సత్యనారాయణకు ఫోన్ చేశా. రజాకార్లు మళ్లీ పుట్టొద్దు అనే కారణంతోనే ఈ సినిమా నిర్మించాను. నాకు ఏ మతం మీద వ్యతిరేకత లేదు. ముస్లింలకు వ్యతిరేకిని కాను. ఏడవ నిజాంను మాత్రం వ్యతిరేకిస్తా. నా ఆలోచనకు దర్శకుడు సత్యనారాయణ న్యాయం చేశాడు. బడ్జెట్ పెరగడం వల్ల ఇబ్బంది ఎదురైంది కానీ సినిమా బాగా వచ్చింది. తెలంగాణలో పుట్టిన వ్యక్తి తీసిన బెస్ట్ సినిమా ఇదని గట్టిగా చెప్పగలను' అన్నారు నారాయణరెడ్డి. సినిమాకు హిందీలో కూడా రెస్పాన్స్ బాగుందని ఆయన తెలిపారు.

వినోదం పంచే ఓం భీమ్ బుష్




శ్రీహర్ష

శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రలు పోషించిన 'ఓం భీమ్ బుష్' చిత్రం ఈ నెల 23న విడుదల కానుంది. 'హుషారు' చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ' యూనివర్సిటీలో చదువుకున్న ముగ్గురు యువకులు ఓ గ్రామంలో గుప్త నిధుల కోసం చేసే అన్వేషణని వినోదభరితంగా ఇందులో చూపించాం. 'ఓం భీమ్ బుష్' అనేది ఓ మ్యాజికల్ ఫ్రేజ్. చిన్న పిల్లలు ఆడుకునేటప్పుడు సరదాగా ఈ మాట అంటుంటారు. అదే మా సినిమాకు టైటిల్‌గా నిర్ణయించాం. కథకు యాప్ట్ టైటిల్ ఇది' అన్నారు. 'ఈ కథలో ప్రతి సన్నివేశం లాజిక్‌తో ముడిపడి ఉంటుంది. ఇందులో బలమైన కథ ఉంది. మంచి ఎమోషన్ కూడా ఉంది. ఇండియన్ స్క్రీన్ మీద ఇప్పటివరకూ రాని పాయింట్ మా సినిమాలో ఉంది. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ కథ రాశాను' అన్నారు. ఈ చిత్రంలో శ్రీవిష్ణు విశ్వరూపం చూస్తారని చెబుతూ 'ఇందులో కామెడీ టైమింగ్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. శ్రీవిష్ణు ఇంత ఫుల్ లెంగ్త్ కామెడీ ఇప్పటివరకూ చేయలేదు. ఫస్ట్ షాట్ నుంచి చివరి వరకూ ఓ లాఫ్ రైడ్‌లో ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారు' అని చెప్పారు శ్రీహర్ష. చిత్ర నిర్మాతలు గురించి చెబుతూ 'వంశీ, విక్రమ్, సునీల్ ఈ సినిమా నిర్మించారు. నాకు పూర్తి స్వేచ్ఛ నిచ్చారు. ఇలాంటి నిర్మాతలు దొరకడం నా అదృష్టం. బిజినెస్ కూడా పెద్ద రేంజ్‌లో జరిగింది. తప్పకుండా మ్యాజిక్ క్రియేట్ చేస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు శ్రీహర్ష.

కొత్త చిత్రం షురూ




యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రస్తుతం "ఊరి పేరు భైరవకోన" సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. తన 30వ చిత్రానికి మంగళవారం ప్రకటించారు. 'ధమాకా' ఫేమ్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఏకే ఎంటర్టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తున్నారు. రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: బాలాజీ గుత్తా



కథానాయిక మీరా చోప్రా వివాహబంధంలోకి అడుగుపెట్టారు. వ్యాపారవేత్త రక్షిత్ కేజ్రీవాల్‌ను ఆమె పెళ్లాడారు. మంగళవారం జైపూర్‌లో కుటుంబ సభ్యులు, కొద్ది మంది సినీ ప్రముఖులు నడుమ ఈ ప్రేమజంట ఒక్కటయ్యారు. తెలుగులో 'బంగారం' 'వాన' చిత్రాలు కథానాయికగా మీరాచోప్రాకు గుర్తింపు తెచ్చాయి.

రీ రిలీజ్‌కు రెడీ...



ప్రభుదేవా కథానాయకుడిగా శంకర్ దర్శకత్వం వహించిన 'ప్రేమికుడు' చిత్రం అప్పట్లో సంచలన విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 1994లో విడుదలైన ఈ చిత్రం అప్పట్లో కుర్రకారును ఓ ఊపు ఊపింది. తమిళంలో క్లాసిక్‌గా నిలిచి, తెలుగులోనూ సూపర్‌హిట్‌గా నిలిచింది. ముఖ్యంగా, యువతీయువకులను ఈ చిత్రం విపరీతంగా ఆకట్టుకుంది. ఏ. ఆర్. రెహమాన్ స్వరపరిచిన 'అందమైన ప్రేమరాణి, 'ఊర్వశీ ఊర్వశీ', 'ఓ చెలియా నా ప్రియ సఖియా', 'ముక్కాల ముక్కాబులా' గీతాలు మ్యూజికల్ సెన్సేషన్ సృష్టించాయి. అప్పటి కుర్రకారు మదిని దోచేసిన 'ప్రేమికుడు', ఈ తరాన్ని కూడా అంతలానే అలరిస్తుందన్న నమ్మకంతో రీ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రం రీ రిలీజ్ రైట్స్‌ను మురళీధర్ రెడ్డి, రమణ దక్కించుకున్నారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని వారు తెలిపారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత రీ రిలీజ్ కానున్న ఈ చిత్రం ఒకే సారి ఆ తరాన్ని, ఈ తరాన్ని థియేటర్లలో ఆకట్టుకోనుంది.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/XV4xbboలో చదవండి.

వింటేజ్ నరేశ్‌ని మళ్లీ చూస్తారు



అల్లరి నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన 'ఆ ఒక్కటీ అడక్కు.' చిత్రం టీజర్‌ను మంగళవారం జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. మల్లి అంకం దర్శకత్వంలో రాజీవ్ చిలక ఈ సినిమా నిర్మిస్తున్నారు. వేసవిలో విడుదల కానుంది. టీజర్‌ను విడుదల చేసిన అనంతరం నరేశ్ మాట్లాడుతూ 'నాన్నగారు తీసిన 'ఆ ఒక్కటీ అడక్కు.' చిత్రానికీ, మా సినిమాకూ పోలిక లేదు. జీవితంలో సెటిల్ కాకుండా పెళ్లి చేసుకొనే హీరో కథతో నాన్నగారి సినిమా ఉంటుంది. లైఫ్‌లో సెటిల్ అయినా పెళ్లికాని వాడి కథ మాది. చాలా హిలేరియస్‌గా ఉంటుంది. వింటేజ్ నరేశ్ రావాలని చాలా మంది అడుగుతున్నారు. నిర్మాణానికి కొత్త అయినా రాజీవ్‌గారు మంచి ప్యాషన్‌తో ఈ సినిమా తీశారు. అందరికీ మంచి పేరు తెచ్చే చిత్రమిది' అన్నారు. 'మా బేనర్ చిలకా ప్రొడక్షన్స్‌లో వస్తున్న తొలి సినిమా ఇది. నిర్మాత కావాలనే నా ఇరవై ఏళ్ల కల ఈ సినిమాతో తీరింది. నరేశ్ మంచి నటుడు. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది' అన్నారు నిర్మాత రాజీవ్ చిలక. 'టీజర్ చూసి ఎలా నవ్వుకుంటున్నారో సినిమా కూడా అంతే వినోదభరితంగా ఉంటుంది. ఫ్యామిలీతో కలసి ఆనందంగా నవ్వుకుంటూ చూసే సినిమా ఇది' అని చెప్పారు దర్శకుడు. నరేశ్‌తో ఇది నాలుగో సినిమా, డైలాగులు రాస్తున్నప్పుడు కిక్ వచ్చిందని రచయిత అబ్బూరి రవి తెలిపారు.

చరిత్రలో నిలిచేలా...



ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ భగవద్గీత ను నేటి యువతకు అందించడానికి ఆడియో రూపంలో తీసుకొస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా 'భగవద్గీత విశ్వరూప దర్శనం' అధ్యాయాన్ని హీరో విష్వక్‌సేన్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా విష్వక్‌సేన్ మాట్లాడుతూ 'అందరికీ అర్థమయ్యేలా సంపూర్ణ భగవద్గీత తాత్పర్యం చాలా అద్భుతంగా రికార్డ్ చేసిన ఆర్పీ పట్నాయక్‌కు ధన్యవాదాలు. ఇది చాలా గొప్ప కార్యం. చరిత్రలో నిలిచిపోతుంది' అని ప్రశంసించారు. ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ 'స్వామి ముకుందానంద రాసిన భగవద్గీత అర్థం చేసుకోవడానికి సులువుగా ఉంటుంది. వారి అనుమతితో రికార్డ్ చేశాను. ఇది నాకు దక్కిన అదృష్టం అన్నారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మెప్పించే కథతో



పార్వతీశం, ప్రణీకాన్విక జంటగా నటించిన చిత్రం 'మార్కెట్ మహాలక్ష్మి'. వీ ఎస్ ముఖేశ్ యువ దర్శకత్వంలో అఖిలేశ్ కలారు నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా పార్వతీశం మాట్లాడుతూ ' 'కేరింత' చిత్రంలానే 'మార్కెట్ మహాలక్ష్మి' నాకు మరో హిట్ చిత్రమవుతుంది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే అంశాలతో దర్శకుడు సినిమాను తెరకెక్కించాడు' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'కథలో మలుపులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి అని దర్శకుడు చెప్పారు. కంటెంట్‌పైన నమ్మకంతో ఈ సినిమాను నిర్మించాను, అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది అని నిర్మాత చెప్పారు.



బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

రాష్ట్రానికి అభివృద్ధి ఆమడ దూరం

● 1547వ రోజుకు చేరిన రైతుల ఆందోళనలు

తుళ్ళూరు, మార్చి 12: ఐదేళ్ల నుంచి సీఎం జగన్‌రెడ్డి ప్రజలను మభ్యపెట్టి మాయ చేసి పరిపాలన చేశాడని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1547వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి పలువురు రైతులు మాట్లాడారు. రాష్ట్రానికి అభివృద్ధిరి సీఎం జగన్‌రెడ్డి ఆమడదూరం చేశారన్నారు. సామాన్యుడు తట్టుకోలేని విధంగా కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్నాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటేశాయన్నారు. ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయరన్నారు. పరిపాలన అంతా గందరగోళంగా ఉందన్నారు. విజన్ ఉన్న నాయకుడు సీఎం అయితేనే ఐదు కోట్ల మంది జీవితాలు మెరుగుపడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐకాన్ అయిన అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసి తెలుగు ప్రజల ఐక్యతను దెబ్బతీశారని తెలిపారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అమరావతి అభివృద్ధిని కొనసాగించాలని తీర్పు చెపితే నాన్చుతున్నాడని ఇది నియంత పాలనే అవుతుందని మండిపడ్డారు. అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా ప్రకటించి అభివృద్ధిని కొనసాగించి సీఎం జగన్‌రెడ్డి చిత్త శుద్ధిని చాటుకోవాలని అన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. తుళ్ళూరు, మందడం, వెలగపూడి, వెంకటపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, నెక్కల్లు, అనంతవరం తదితర రాజధాని గ్రామాలలో ఆందోళనలు కొనసాగాయి.

జైభీమ్ పార్టీకి 'కోటు' గుర్తు



జై భీమ్‌రావు భారత్ పార్టీకి కేటాయించిన ఎన్నికల గుర్తు

విజయవాడ , మార్చి 12: జై భీమ్ రావు భారత్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం కోటు గుర్తు ప్రకటించింది. దీనిపై ఆ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ సంచలనాలు సృష్టించబోతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని స్పష్టం చేశారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రజలను ఆ ప్రకటనలో ఆయన కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే తమ ధ్యేయమన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

● ఆత్మీయ సమావేశంలో నేతలు శ్రీకృష్ణదేవరాయలు, యరపతినేని



విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న లావు శ్రీకృష్ణదేవరాయలు, వేదికపై యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

పిడుగురాళ్ల, మార్చి12: నలభై ఏళ్ల టీడీపీ పాలనలో బీసీల పాత్రే కీలకమని ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంతోనే రాష్ట్రంలో బీసీలకు తగిన గుర్తింపు లభించిందని నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మంగళవారం పిడుగురాళ్లలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ టీడీపీ అంటేనే బీసీ.. బీసీ అంటేనే టీడీపీ అన్నంత అవినాభావ సంబంధం వుందన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బీసీ సామాజిక వర్గమంతా టీడీపీ వెన్నంటే ఉంటుందని అన్నారు. విశ్వకర్మ యోజన పథకం కింద దేశం మొత్తం కలిపి కోటి 26 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, గురజాల, పల్నాడు జిల్లా మొత్తంలో అర్హులైన వారు పథకానికి దరఖాస్తు చేసుకుంటే 3 లక్షల రూపాయల వరకు బ్యాంక్ ద్వారా రుణాన్ని పొందవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తమవంతు సాయం అందించడంతో పాటు పిడుగురాళ్లలో విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాలుకు రూ.10లక్షలు కేటాయించడంతో పాటు గుడి నిర్మాణానికి తాను, యరపతినేని కలిసి సహకరిస్తామన్నారు. శ్మశాన స్థలం మరమ్మతులకు తగువిధంగా సహకరిస్తామని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. పల్నాడులో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణా కేంద్రాన్ని గురజాల నియోజకవర్గంలో పెట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా యరపతినేని, ఎంపీగా తనను గెలిపిస్తే మీ సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులందరూ కాలజ్ఞాన మహర్షి వారసులని గుర్తుచేస్తూ 2019లో పిడుగురాళ్లలో కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయించామని, ఆరామ స్థలం కేటాయించిన విషయాన్ని గుర్తుచేస్తూ టీడీపీ హయాంలో 20 సెంట్లు స్థలాన్ని ఇవ్వగా కొందరు వైసీపీ నేతలు ఆక్రమణలకు పాల్పడ్డారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో ఆక్రమణల్లో వున్న స్థలాన్ని విశ్వబ్రాహ్మణులకు అప్పజెప్పటమే కాకుండా ఏడాదిలోపు పిడుగురాళ్లలో విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. టిడ్కో గృహాలు, శ్మశాన స్థలం కేటాయిస్తామని యరపతినేని తెలిపారు. కోటప్పకొండ, శ్రీశైలం మాదిరిగా దైద క్షేత్రాన్ని కూడా అభివృద్ధి చేస్తామని, కృష్ణా పుష్కరాల సమయంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేశారు. 35 రోజులు కష్టపడండి.. ఐదేళ్లు ఎంపీ, ఎమ్మెల్యేలుగా మీకోసం కష్టపడతామని అన్నారు. ఈ సమావేశంలో వెన్నా సాంబశివారెడ్డి, డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, సింహాద్రి కనకాచారి, బీఎన్‌వీ రాజశేఖర్, బంగారుబాబు, కొల్లోజు ప్రసాద్, సుతారు నాగమల్లేశ్వరరావు, పీజేఎన్ ధన్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన సునామీలో వైసీపీ భూస్థాపితం

● డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్
● పొన్నూరు మండలంలో పెమ్మసాని, ధూళిపాళ్ళ భారీ రోడ్ షో
● 82 కిలోమీటర్ల మేర 19 గ్రామాల్లో బ్రహ్మరథం



ప్రచారరథంపై మాట్లాడుతున్న గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్, మార్చి12: రానున్న ఎన్నికలో టీడీపీ, జనసేన సునామీలో వైసీపీ భూ స్థాపితం అవ్వటం ఖాయమని గుంటూరు లోక్‌సభ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పొన్నూరు మండలంలో డాక్టర పెమ్మసాని, అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు భారీ రోడ్ షో నిర్వహించాయి. 82 కిలోమీటర్ల మేర ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకబిగిన 12 గంటల పాటు రోడ్ షో సాగింది. రోడ్ షో పొడవునా ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పలు గ్రామాల కూడళ్లలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ ఈ రోడ్ షో ద్వారా ప్రజల్లో వైసీపీ పాలనపై ఉన్న కసి కనపడిందన్నారు. తాను ప్రజాసేవ కోసం బలమైన ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తనను పెంచి పోషించిన జన్మభూమికి సేవ చేయాలనే తపనతో గుంటూరు నుంచి బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు. ఎంపీ గల్లా జయదేవ్ ప్రజలకు సేవ చేయబట్టే జిల్లా ప్రజలు రెండోసారి గెలిపించారన్నారు. కానీ జగన్‌రెడ్డి ప్రణాళిక ప్రకారం జయదేవ్‌ను వేధించి రాజకీయాల నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. పొన్నూరు ప్రాంతంలో ఎటు చూసినా రహదారులు దెబ్బతిని అధ్వానంగా ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కోరుకునే విధంగా గుంటూరు జిల్లాని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. జనసేన అధినేతను వైసీపీ పాలకులు మామూలు తీగ అనుకుంటున్నారని.. కాదు.. హైవోల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్ అని.. ముట్టుకుంటే భస్మమైపోతారన్నారు. తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్న సమయంలో రోడ్డుపైకి వచ్చి అండగా నిలబడ్డ నిస్వార్థపరుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఒక్కో సినిమాకు 100 కోట్లు తీసుకునే పవన్ కల్యాణ్ ఆ డబ్బును వదులుకొని నిస్వార్థ సేవకు ముందుకు వచ్చారన్నారు. అలాంటి వ్యక్తిని ప్రతి అడ్డమైన వ్యక్తి అసభ్య పదజాలంతో మాట్లాడుతుంటే బాధ వేస్తోందన్నారు. అటువంటి వారిని టీడీపీ, జనసేన గుర్తుపెట్టుకుంటుందని హెచ్చరించారు.

ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు అంతం పలకాలని ప్రజలు దృఢనిశ్చయంతో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చేసిన అరాచకాలు, దోపిడీలపై ప్రజా చార్జ్‌షీట్ వేసి ఆయన చేసిన రూ.2,540కోట్ల లూటీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల బార్ షాపుల విషయంలో తన మాట వినలేదని బెదిరించి మరో రూ.30 లక్షల వసూళ్లకు ఎమ్మెల్యే రోశయ్య పాల్పడ్డారని ఆరోపించారు. సిండికేట్ విషయంపై తన ఆరోపణలు ఖండించాలని రోశయ్య బార్ యజమానులను డిమాండ్ చేశారన్నారు. ఖండించటం లేటైందని రూ.60 లక్షలు పెనాల్టీ విధిస్తే బార్ యజమానులు రూ.30 లక్షలు ముట్టజెప్పారని ఆరోపించారు. ఎక్సైజ్ అధికారి మూర్తి అనే వ్యక్తి హద్దు మీరి ప్రవర్తించటంతో పాటు వ్యాపారులను వేధించి వెంట పడుతున్నారని ఆరోపించారు. దీనికి భవిష్యత్తులో మూల్యం చెల్లించాల్సి వస్తుందన్ని హెచ్చరించారు. అలాగే అక్రమ మైనింగ్ విషయంలో కూడా అన్ని ఆధారాలతోనే తాము మాట్లాడుతున్నామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులతోనే వాస్తవాలు బయటపెట్టిస్తామని హెచ్చరించారు. రానున్న ఎన్నికలో టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులుగా నిలబడిన తమను గెలిపించాలని నరేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చట్టసభల్లో సామాన్యుడి గొంతు వినిపించాలి

● జేడీ లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న ఏపియూనైటెడ్ ఫ్రంట్ కన్వీనర్, మాజీ జేడీ లక్ష్మీనారాయణ, లిబరేషన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్

బాపట్లరూరల్, మార్చి 12: చట్టసభల్లో సామాన్యుడి గొంతు వినిపించటమే ఏపీ యునైటెడ్ ఫ్రంట్ ధ్యేయమని ఏపీ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్, మాజీ ఐఏఎస్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం బాపట్ల పటేల్ నగర్ వద్ద ఆల్ తెలుగు ప్రజాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ఓటర్లను చైతన్యవంతం చేయటమే ఫ్రంట్ ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యం తక్కువైందన్నారు. బటన్ నొక్కటం ఒక్కటే కనిపిస్తుందని ప్రజల అభిప్రాయాలను వారి సమస్యలను ఏ ఒక్క ప్రభుత్వం కూడా పట్టించుకోలేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయటం అనే నిర్ణయం దారుణమన్నారు. దేశంలో, రాష్ట్రంలో రెండు కుటుంబాలు, నాలుగు పార్టీలవారే పాలన చేస్తున్నారని తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో జల్లికట్టు కోసం రాష్ట్ర ప్రజలంతా ఉద్యమం చేస్తే సుప్రీంకోర్టు కూడా జల్లికట్టుకు అనుమతులిచ్చిందని అలాంటిది రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోసం ప్రభుత్వాలు ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఫ్రంట్ కో కన్వీనర్ చెన్నకేశవులు, ఆల్ తెలుగు ప్రజా పార్టీ బాపట్ల అభ్యర్థి కటికల శివభాగ్యరాజు, కోఆర్డినేటర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

సీట్ల కేటాయింపుల్లో పద్మశాలీలకు అన్యాయం

● ఏపీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు

మంగళగిరి, మార్చి 12: రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల కేటాయింపుల్లో పద్మశాలి సామాజిక వర్గానికి అన్యాయం చేస్తున్నాయని ఏపీ పద్మశాలి సంఘం అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి తెనాలి రోడ్డులోని గోలి నాగశయనరావు తోటలో మంగళవారం పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశ తీర్మానాలను శ్రీనివాసరావు విలేకర్లకు వెల్లడించారు. రాష్ట్రంలో 18 శాతంగా వున్న పద్మశాలి సామాజిక వర్గం నుంచి గత రెండు దఫాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ఆయా పార్టీల దయాదాక్షిణ్యాలతో వైసీపీ, టీడీపీ నుంచి పద్మశాలీయులకు ఒక్కో ఎమ్మెల్సీగా అవకాశం లభించిందన్నారు. చేనేత కేంద్రాల్లో ఆయా రాజకీయ పార్టీలు పద్మశాలీయులకు సీట్లు కేటాయించని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిని బరిలోకి దించుతామన్నారు. కాగా రాష్ట్ర కార్యవర్గ ఎన్నికను వాయిదావేశారు. కోర్‌కమిటీ రెండు నెలలపాటు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం కోర్ కమిటీ అధ్యక్షుడు జడ్డెపు వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, చిలుకోటి అంజిబాబు, మద్దిలేటి స్వామి, కొప్పు రాజారావు, కుళ్లాయప్ప, బండారు బెనర్జీ సాయిరామ్, అప్పారావు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి శరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

● తీర్పు ఈ నెల 14కి రిజర్వ్

విజయవాడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ ఎగవేత కేసులో అరెస్టయిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ బెయిల్ పిటిషన్‌పై విజయవాడ మొదటి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టులో మంగళవారం వాదనలు ముగిశాయి. ప్రాసిక్యూషన్ తరపున సీఐడీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.సత్యనారాయణ వాదనలు వినిపించారు. శరత్ నకిలీ ఇన్వాయిస్‌లు, బిల్లుల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌గా రూ.100 కోట్ల కుంభకోణం చేశారని వాదించారు. అతడికి బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ట్యాంపరింగ్ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. పైగా శరత్ రాష్ట్రం నుంచి పారిపోయే సూచనలు ఉన్నాయన్నారు. అంతేగాకుండా కేసు సీఐడీకి బదిలీ అయిందని, బెయిల్ ఇచ్చే అధికారం ఈ కోర్టుకు లేదని వాదించారు. ప్రత్తిపాటి పుల్లారావు పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కాంట్రాక్ట్ సంస్థలను ప్రలోభపరుచుకుని ఈ స్కాం చేశారన్నారు. శరత్ నుంచి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందన్నారు. దీనిపై శరత్ తరపున న్యాయవాది కిలారు బెనర్జీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఆరో సాక్షి ప్రభుత్వ ఉద్యోగి అని, ఆయనను బెదిరించే అవకాశం లేదని చెప్పారు. టీడీపీ హయాంలో పుల్లారావు అసలు పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేయలేదని వాదించి, అందుకు సంబంధించిన జీవోలను కోర్టు ముందు ఉంచారు. ఇరు న్యాయవాదుల వాదనలు విన్న న్యాయాధికారి కరీముల్లా తీర్పును ఈనెల 14వ తేదీకి రిజర్వ్ చేశారు.

బహిరంగ సభావేదిక వద్ద నేడు భూమి పూజ

● లోకేశ్, అచ్చెన్నాయుడు రాక

చిలకలూరిపేట, మార్చి 12:చిలకలూరిపేటకు సమీపంలోని బొప్పూడి వద్ద ఈనెల 17న టీడీపీ, జనసేన, బీజేపీల ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు సంబంధించి బుధవారం ఉదయం 9 గంటలకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మూడుపార్టీల నేతలు హాజరు కానున్నారు. టీడీపీ తరపున నారా లోకేశ్, అచ్చెన్నాయుడు హాజరు కానున్నారు. బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద, జాతీయ రహదారి పక్కన సభాస్థలిని నిర్ణయించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

జగన్ పాలనలో అరాచకాలే.. అభివృద్ధి శూన్యం

● కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మార్చి 12: ప్రజల చేతుల్లో చాక్లెట్ పెట్టి నెక్లెస్ ఎత్తుకు పోతున్నట్టు వైఎస్ జగన్ పాలన ఉందని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఆస్తి పన్ను, నిత్యావసర ధరలు, చెత్త పన్ను అని అన్ని రూపాల్లో కుటుంబాలను ఆర్థికంగా సర్వనాశనం చేసి ఖాతాల్లో నగదు కొద్దిగా వేసి ప్రజలను ఉద్ధరిస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్‌ను చూస్తే గుర్తు వచ్చేదల్లా కోడికత్తి డ్రామా, బాబాయి హత్య, ఇసుక, మద్యం, మైనింగ్, లిక్కర్, గంజాయి మాఫియాలు, కూల్చివేతలు, అత్యాచారాలు, అరాచకాలు తప్పా మరియే అభివృద్ధి కన్పించవన్నారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందన్నారు. తన నాలుగు సంవత్సరాల 10 నెలల పాలనలో జగన్ సాధించిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? సైకో జగన్‌ను సాగనంపుదామని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు.

అవుట్‌లెట్లతో చేతివృత్తిదారులకు ఉపాధి

● జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా



గుంటూరు రైల్వేస్టేషన్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్(ఓఎస్ఓపీ) అవుట్‌లెట్లతో స్థానిక చేతివృత్తుదారులకు ఉపాధి లభిస్తుందని జిల్లాపరిషత్తు చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినీ అన్నారు. మంగళవారం గుంటూరు రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేతివృత్తుదారులు తమ ఉత్పత్తులను స్వయంగా ప్రజలకు విక్రయించుకోవడానికి రైల్వేశాఖ అన్ని రైల్వేస్టేషన్లలో ఓఎస్ఓపీ అవుట్‌లెట్లను ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ మాట్లాడుతూ గుంటూరు - గుంతకల్లు రెండో వరస రైలుమార్గంలో నాలుగు సెక్షన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, పశ్చిమ ఇన్‌చార్జి వల్లూరు జయప్రకాష్ నారాయణ, జెడ్ఆర్‌యూసీసీ సభ్యులు గోరంట్ల సత్యన్నారాయణ, అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, సీనియర్ డీఈఎన్(కోఆర్డినేషన్) జేవీ అనూష, సీనియర్ డీపీవో హనూర్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య



వెంకయ్య మృతదేహం

వెల్దుర్తి, మార్చి 12: అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఉప్పలపాడులో జరిగింది. గ్రామానికి చెందిన కుర్రా చిన వెంకయ్య (65) తనకున్న రెండెకరాలతోపాటు మరో రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. రెండేళ్లు పంటలు సరిగా పండకపోవడంతో ఆశించిన మేర దిగుబడి రాలేదు. సుమారు రూ.14.50 లక్షల వరకు అప్పులు అయ్యాయి. మనస్థాపం చెందిన వెంకయ్య మంగళవారం పొలానికి వెళ్లి పురుగు మందు తాగాడు. గమనించిన స్థానికులు మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అర్ధరాత్రి ఆటో బీభత్సం

● రోడ్డు పక్కన చిరువ్యాపారి మృతి ● నేలబావిలోకి దూసుకెళ్లిన ఆటో..



మృతిచెందిన దుర్గాప్రసాద్



నేలబావిలో ఆటోను వెలికితీసేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలు

మంగళగిరి సిటీ, మార్చి 12: మంగళగిరి సమీపంలో జాతీయ రహదారిపై ఓ ఆటో మంగళవారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా... ఆటో నేలబావిలోకి దూసుకెళ్లింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దోస్త్ మిర్చి లోడుతో విజయవాడ నుంచి మంగళగిరి వైపు వేగంగా వస్తుంది. ఆత్మకూరు గ్రామ పరిధిలోని వడ్డెరపాలెం వద్ద హ్యాపీ రీసార్ట్స్ సమీపంలో అదుపు తప్పింది. రోడ్డు పక్కనే కూరగాయలు విక్రయిస్తున్న ఆత్మకూరు గ్రామానికి చెందిన జొన్నకూటి దుర్గాప్రసాద్(35)ను ఢీకొట్టింది. దీంతో కూరగాయలన్నీ చెల్లాచెదురై... దుర్గాప్రసాద్ సుమారు ఇరవై మీటర్ల దూరంలో ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటో పూర్తిగా నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు డౌన్‌లోకి దూసుకెళ్లి నేలబావిలో పడిపోయింది. విషయం తెలుసుకున్న మంగళగిరి, తాడేపల్లి పోలీసులు, అగ్నిమాపకసిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. ఆటో బావిలో నీటమునగడం, చిమ్మ చీకటిగా ఉండటంతో ఆటోను బయటకు తీయడం కష్టంగా మారింది. అర్ధరాత్రి గజ ఈతగాళ్లను పిలిపించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అయితే, ఆటోలో డ్రైవరుతోపాటు ఎంతమంది ఉన్నారు అనే విషయం తెలియరాలేదు. అర్ధరాత్రి తర్వాత కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

మాచర్లటౌన్, మార్చి 12: తన ద్విచక్రవాహనానికి సైడ్ ఇవ్వలేదని పట్టణ మున్సిపల్ ప్రథమపౌరుడు కుమారుడు ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడిచేశాడు. మంగళవారం మాచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మార్కాపురం నుంచి మాచర్లకి వస్తోంది. పార్కు సెంటర్ వద్దకు రాగానే మున్సిపల్ ప్రథమపౌరుడు కుమారుడు బస్సును అడ్డగించి డ్రైవర్‌పై దాడిచేశాడు. రింగురోడ్డు వద్ద హారన్ కొట్టినా తన ద్విచక్ర వాహనానికి ఎందుకు సైడ్ ఇవ్వలేదంటూ ఆగ్రహిస్తూ దాడికి దిగాడు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా సరైన సమాచారం ఇవ్వలేదు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



శంకర్‌నాయక్ మృతదేహం

మాచర్లటౌన్, మార్చి 12: పట్టణ శివారులో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఓ వ్యక్తి మరణించాడు. పట్టణంలోని వినాయకునిగుట్టకు చెందిన కేతావత్ శంకర్ నాయక్(60) సాగర్ వైపు నుంచి టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై మాచర్ల వైపు వస్తున్నాడు. పట్టణ శివారులోని రాధాస్వామి సత్సంగబ్యాస్ సమీపంలోకి రాగానే మాచర్ల నుంచి సాగర్ వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ సంఘటనలో శంకర్‌నాయక్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడకక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.33 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00

పల్నాడు వార్తలు

మాచర్ల • గురజాల • సత్తెనపల్లి • పెదకూరపాడు


సూపర్ సిక్స్ పథకాల గురించి మహిళలకు వివరిస్తున్న యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

ప్రజాస్వామ్యంలో నియంతలు ఒంటరివారవుతారు

- పేదవాడికి సంక్షేమం అందకుండా చేసిన వైసీపీ ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో యరపతినేని

మాచవరం, మార్చి 12 : దేశంలో ఎవరైనా సరే నియంతలా వ్యవహరిస్తే ఒంటరివారవుతారనేదానికి నిదర్శనం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే అని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. మాచవరంలో మంగళవారం రెండో రోజు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం వుందని అహంకారంతో వ్యవహరించి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాడని ఆరోపించారు. నియోజకవర్గంలో కాసు మహేష్‌రెడ్డి అనేక అక్రమాల ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించాడని తెలిపారు. పిన్నెల్లి, తురకపాలెం గ్రామాలలో టీడీపీ నాయకులను, కార్యకర్తలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి గ్రామాలు వదిలి వెళ్లే విధంగా వైసీపీ నాయకులు చేశారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ మొట్టమొదటి నుండి బీసీలకు వెన్నుముకగా నిలిచిందని, ఎన్నికల అనంతరం రక్షణ చట్టం తీసుకొచ్చి వారిపై దాడులు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. మాచవరం గ్రామంలో మహిళలు హారతులుపట్టి పూలమాలలతో శాలువాలతో యరపతినేనికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బడిగుంచల వెంకటేశ్వర్లు, యడ్లపల్లి రామారావు, కొల్లి కృష్ణమూర్తి, చల్లాపల్లి నరసింహారావు, పుసులూరి రామయ్య, కాశిమళ్ల శౌరిబాబు, షేక్ హసన్‌వలి, టైలర్ నాగార్జున, ఆర్యవైశ్య సంఘ నాయకులు, సాలీల సంఘ నాయకులు, పలుగ్రామాల దేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

పిడుగురాళ్ల, మార్చి 12: పిడుగురాళ్ల మండలం కామేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు 20 కుటుంబాల వారు మంగళవారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ఇట్టె వెంకటకృష్ణ, రామాంజనేయులు, శివయ్య, షేక్ సైదా, చినసైదా, ఆదినారాయణ, షేక్ మౌలాలి, దోసకాయల కోటయ్య, సైదులు, వీరాంజనేయులు, ఏపూరి మరియబాబు, సైదుల ప్రభాకర్, వేణు, ఏపూరి ప్రశాంత్, తుంగా నాగేశ్వరరావు, మరియబాబు, ఏపూరి విజయబాబు, భాగ్యరాజు, మహేష్, జయబాబు తదితరులకు లావు, యరపతినేనిలు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వున్నం నాగమల్లికార్జునరావు, వెన్నా సాంబశివారెడ్డి, గండికోట వెంకటేశ్వర్లు, అత్తోట రామనరసింహారావు, కామేపల్లి మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, మేకల సాంబశివరావు, సయ్యద్ అమీర్‌అలి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

దాచేపల్లి, మార్చి 12 : మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యరపతినేని సాయినిఖిల్ తెలిపారు. దాచేపల్లి టీడీపీ కార్యాలయంలో మంగళవారం యరపతినేని నిఖిల్, డాక్టర్ రమేష్ సంయుక్తంగా కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ఓ సిలిండర్ ఉచితంగా ఇస్తామని తెలిపారని, ఈ అంశాలన్నింటిని కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీ కన్వీనర్లు, బెల్లంకొండ భద్రి, నర్రా పుల్లయ్య, చింతపల్లి హసన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టినాడ్ సిమెంట్స్‌కు హాజరైన రైల్వే అధికారులు

దాచేపల్లి, మార్చి 12 : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా మ్యూచువల్‌గా ప్రారంభిస్తున్న వందేభారత్, గతిశక్తి కార్గో ట్రైన్స్‌ను ప్రజలు నేరుగా చూసేందుకు బుల్లితెరపై పెదగార్లపాడులోని చెట్టినాడ్ సిమెంట్స్‌లో మంగళవారం ఏర్పాటు చేశారు. గుంటూరు రైల్వే డివిజన్ డీజీఎం సిహెచ్ ప్రదీప్‌కుమార్, ఏడీఈఎన్ డివి కృష్ణయ్య, ఏడీఈ ఎల్.శ్రీరాములు, చెట్టినాడ్ సిమెంట్స్ జాయింట్ ప్రెసిడెంట్ సిహెచ్ సీతారాములు, బీవీ రాజు, హెడ్, హెచ్‌ఆర్ ఉద్యోగులు, స్థానిక గ్రామ ప్రజలు మ్యూచువల్ వీడియోను వీక్షించేందుకు వచ్చారు. రైల్వే అధికారులు మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలో రైల్వే ఉన్నతమైన నాణ్యత ప్రమాణాలతో పాటు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రజలకు అందిస్తుందని వివరించారు.


ప్రధాని మోదీతో మ్యూచువల్‌గా ఆవిష్కరిస్తున్న వందే భారత్, గతిశక్తి కార్గో ట్రైన్స్‌ను వీక్షిస్తున్న రైల్వే డీజీఎం ప్రదీప్‌కుమార్ తదితరులు

పార్టీలకు అతీతంగా పాలన : ఎంపీపీ

రెంటచింతల, మార్చి 12 : రాజకీయ పార్టీలకు అతీతంగా 58 నెలల నుంచి జగనన్న పాలన సాగుతోందని ఎంపీపీ పాముల సంపూర్ణ అన్నారు. మంగళవారం రాత్రి తుమ్మకోటలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డితో కలిసి రూ.30 లక్షల వ్యయంతో షాదీఖానా, రూ.20.80 లక్షలతో నిర్మించిన విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నలబాలు నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పోట్ల ముత్తయ్య, వైసీపీ మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తాల ఉమ, ఎర్రెద్దు రామచంద్రారెడ్డి, డాక్టర్ రామ్ కుమార్‌రెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, పఠాన్ ఖాన్, ఎంపీటీసీలు షేక్ సుభాన్‌బీ, షేక్ జానీబాషా పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పిడుగురాళ్ల, మార్చి 12: చెన్నాయపాలెం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మిట్టా వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం పరామర్శించిన యరపతినేని శ్రీనివాసరావు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

మరోమారు మోసం చేసేందుకే వరికపూడిశెల నిర్మాణ పనులు

- తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివారెడ్డి

వెల్దుర్తి, మార్చి 12: పల్నాడు ప్రజలను మరోమారు మోసం చేసేందుకే వైసీపీ నేతలు వరికపూడిశెల నిర్మాణ పనులంటూ డ్రామాలు ఆడుతున్నారని తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వరికపూడిశెలకు శంకుస్థాపన చేసి మూడు నెలలు గడిచినా ఇప్పటి వరకు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఐదేళ్లుగా బడ్జెట్‌లో వరికపూడిశెలలో ఎంత కేటాయించారో ప్రజలు తెలపాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేక కరువుతో అల్లాడిపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శివారెడ్డి అన్నారు.

జగన్ అరాచక పాలన నెలలోనే అంతం : కన్నా

ముప్పాళ్ళ మార్చి 12 : వైసీపీ నాయకుల అక్రమాలకు, జగన్ అసమర్థ, అరాచకపాలనను రాష్ట్ర ప్రజలు నెలలోనే అంతమొందిస్తారని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని బొల్లవరంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ మూల చూసినా అరాచకం తప్ప అభివృద్ధి లేదు, జగన్ వందల కోట్లు ప్రజల సొమ్ము ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతో సభలు పెట్టి సామాన్య ప్రజలను ఇబ్బందులకు చేస్తున్నాడన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అన్నారు. ముందుగా గ్రామంలోని తెలుగు మహిళలు, వీర మహిళలు కన్నా లక్ష్మీనారాయణకు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, రావిపాటి మధుబాబు, రావిపాటి నానయ్య, ఆళ్ళ సాంబయ్య, సర్పంచులు చంద్రశేఖర్, పోలూరి యలమంద, దరువూరి శ్రీనివాసరావు, జనసేన ఎంపీటీసీ రామారావు, ఎలినేడి మల్లికార్జునరావు, దివ్యకోలు భాస్కరరావు, చింతపల్లి లక్ష్మయ్య, దివ్యకోలు కృష్ణా, యర్రెద్దుల కరుణాకరరెడ్డి, అత్తోట వెంకటకృష్ణ, రావిపాటి దేవేంద్రరావు, గుంటూరు సుబ్బారావు, నాము శివ, రాయిడి శ్రీనివాసరావు, శిరిగిరి వెంకటరావు, పాతూరి అయోధ్య, పఠాన్ లీలాఫర్, గంగారాం ఖాశిం, మాబు సుభాని, క్రిష్టిపాటి రవీంద్రారెడ్డి, డబ్బుకొట్టు నారాయణ, కందుల మనోజ్, నాగులా, మౌలాలి పలువురు తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


బొల్లవరం ప్రచారంలో మేనిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

పార్టీ విజయానికి కృషి చేయాలి

సత్తెనపల్లి, మార్చి 12 : నియోజకవర్గంలోని టీడీపీ వాణిజ్య విభాగం కార్యవర్గ సభ్యులు రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో మంగళవారం నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న కన్నా మాట్లాడుతూ వాణిజ్య విభాగంలో పదవులు తీసుకున్న నాయకులు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. అధ్యక్షుడిగా నోముల వెంకట రమణ, ప్రధాన కార్యదర్శిగా గుంటుపల్లి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా గలభ అర్జునరావు, సయ్యద్ మస్తాన్‌వలి, బలిజేపల్లి అచ్చారావు, అధికార ప్రతినిధులుగా ఎర్రెద్దుల మల్లారెడ్డి, దరిపల్లి పిచ్చయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా బత్తుల కేదార్‌నాథ్, భవిరిశెట్టి వెంకయ్య, కొర్నె శ్రీనివాసరావు, కోట సాంబశివరావు, ఘంటాల చిన వీరయ్య, కార్యదర్శిగా చెక్కా రవికుమార్, మామిడి ఖాశీ దాసు, షేక్ అలీ తదితరులను నియమించారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, నాయకులు ఎలినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, పోతుగంటి నరసింహారావు, సయ్యద్ పెద కరిముల్లా, దివ్వెల శ్రీనివాసరావు, జయరామ్, ఆదినారాయణ, మాబూ, దూద్‌కే తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో బ్రహ్మారెడ్డి

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

మాచర్ల రూరల్, మార్చి 12 : మండలంలోని గన్నవరంనకు చెందిన పలువురు వైసీపీ నేతలు మంగళవారం ఆ పార్టీని వీడి టీడీపీ చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. దగ్గుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యాన టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, కామనబోయిన సైదులు, వీడల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మార్పు కావాలంటే బ్రహ్మారెడ్డి రావాలి

కారంపూడి, మార్చి 12: నియోజకవర్గంలో మార్పు కావాలంటే బ్రహ్మారెడ్డి రావాలని టీడీపీ నేతలు అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన శంఖారావం-బాబు సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలో బ్రహ్మారెడ్డి గెలుపు అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, మాజీ అధ్యక్షుడు తండా మస్తాన్ జాని, షేక్ మోదీన్‌సా, నాగవరపు రాముడు, తోట నరసింహారావు, కాల్వ పేరయ్య, బాలునాయక్, నన్నేసా, ఎస్‌పీఆర్ కృష్ణ, బవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కాసుల శంకర్, గోరంట్ల నాగేశ్వరరావు, తుపాకుల చిన రత్తయ్య, రాజధాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లింగాపురంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ

మాచర్ల రూరల్, మార్చి 12 : మండలంలోని లింగాపురంలో సోమవారం రాత్రి టీడీపీ, జనసేన నేతలు బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జునరావు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ, జనసేన అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మూడావత్ వజ్రం నాయక్, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, తెలుగు యువత జిల్లా నేత సైదారావు, నడ్డి పెద్దిరాజు, గుండెబోయిన సాంబశివరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నంశెట్టి కృష్ణ, కోమటి వీరేశ్వరరావు, తిక్కా కొండలు, చిరుమామిళ్ల అనిల్, దుర్గాకుల ప్రసాద్, మస్తాన్ రావు, మాజీ కౌన్సిలర్ సంతోష్‌రావు, వీరయ్య పాల్గొన్నారు.

15న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డి రెంటచింతల రాక

రెంటచింతల, మార్చి 12 : రెంటచింతలలో టీడీపీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసినట్లు మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సీనియర్ నేత గొంటు ఆదిరెడ్డి చెప్పారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురజాల రోడ్డులో పోస్టాఫీసు పక్కన ఈ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 15న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. అదే రోజున స్టేషన్ రోడ్డులో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు.

ఆరు నెలల్లో రైతు ముంగిటకు నీళ్లు తెస్తాం

- మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్


నిర్మాణ పనులు ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి అనిల్, ఎమ్మెల్యేలు పీఆర్కే, బ్రహ్మనాయుడు

వెల్దుర్తి, మార్చి 12 : ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వరికపూడిశెల ప్రాజెక్ట్ తొలిదశ నిర్మాణ పనులను ఆరు నెలల్లో పూర్తి చేసి రైతుల ముంగిటకు కృష్ణా నది నీళ్లు తీసుకొస్తామని మాజీ మంత్రి, వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని వజ్రాలపాడుతండా సమీపంలో మంగళవారం వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ పనులను మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, కొమ్మారెడ్డి చలమారెడ్డి, ఎంపీపీ అలుగుమల్లి సంజీవరెడ్డి, జడ్పీటీసీ మల్లుస్వామి, బాలునాయక్, ఈఈ అంకిప్రసాద్, డీఈ శ్రీనివాసులు, ఏఈ శ్రీనివాస్, మెగా కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.

● మాచర్లటౌన్, మార్చి 12 : పట్టణంలో మంగళవారం జరిగిన వైసీపీ ఆవిర్భావ వేడుకల్లో వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొని బస్టాండ్ సెంటర్లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, కొమ్మారెడ్డి చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● నియోజకవర్గ పరిధిలోని 16 మంది అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి రూ.16.80 లక్షలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్ లబ్ధిదారులకు అందించారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజుపాలెం, మార్చి 12 : మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, గుంటూరు మాజీ మేయర్ నాగరాజు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ స్వామి దేవాలయ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నాగరాజు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ వడ్డెంపూడి పవన్‌కుమార్, ముక్కపాడు సర్పంచ్ కణదం శ్రీను, ఆకులగణపవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్రా మల్లయ్య, నాయకు లు సానికొమ్ము కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ సఖినాల వలరాజు, సఖినా ల ధర్మరావు ఉన్నారు. అన్నదాన కార్యక్రమం నిమిత్తం టీడీపీ నాయకుడు వడ్డెంపూడి పవన్‌కుమార్ రూ.5,116 కమిటీ సభ్యులకు అందజేశారు.

పలు గ్రామాలలో పోలీసు కవాతు

మాచవరం, మార్చి 12: మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పిన్నెల్లి, తురకపాలెం గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ పల్లంరాజు సూచనలతో గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మాచవరం ఎస్ఐ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

●దుర్గి, మార్చి 12: రానున్న ఎన్నికలు దృష్ట్యా ఎవరైనా హింసకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చిన మల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అడిగొప్పల, ఓబులేశునిపల్లె, ధర్మవరం, దుర్గి గ్రామాల్లో సీఆర్పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

● రాజుపాలెం, మార్చి 12 : మండలంలోని ఇనిమెట్ల గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహించారు. సత్తెనపల్లి డీఎస్పీ గురునాథబాబు, సీఐ రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై సమీర్ బాషా సారధ్యంలో కవాతు నిర్వహించారు.

● అచ్చంపేట, మార్చి 12 : మండలంలోని గ్రంధసిరి, వేల్పూరు గ్రామాల్లో మంగళవారం అచ్చంపేట సీఐ షేక్ కరిముల్లా సావలి ఆధ్వర్యంలో పోలీసులచే కవాతు నిర్వహించారు. బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో భారీ కవాతు నిర్వహించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

పెదకూరపాడు, మార్చి 12 : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని లింగంగుంట్ల గ్రామానికి చెందిన వల్లభనేని రామకృష్ణకు మండల టీడీపీ నాయకుడు మేదరమెట్ల సౌమిత్ చౌదరి మంగళవారం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట గన్నమనేని మహేష్ ఉన్నారు.

ఉపాధ్యాయులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత టీడీపీదే

వినుకొండ, మార్చి 12: ఉపాధ్యాయులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత టీడీపీదేనని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాలులో మంగళవారం ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత సమాజంలో మూడోస్థానం కలిగిన గురువులను కరోనా సమయంలో మద్యం దుకాణాల వద్ద డ్యూటీ వేయడం దుర్మార్గపు చర్యని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని, సమాజాన్ని గాడిలో పెట్టాలంటే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికే సాధ్యమని, సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబుకే అది సాధ్యమన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

పెదకూరపాడు, మార్చి 12 : మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారుల బృందం మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యుత్ విజిలెన్స్ ఈఈ కేవీఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ మండలంలో 42 బృందాలుగా ఏర్పడి 3,115 సర్వీసులను తనిఖీ చేశామని, 85 సర్వీసులకు అదనపు లోడు కింద రూ.3.45 లక్షల అపరాధ రుసుం విధించినట్లు ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో విద్యుత్ శాఖ అధికారులు కేవీ కోటేశ్వరరావు, 84 మంది విద్యుత్ సిబ్బంది, ఏఈలు దాసరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

దుర్గి, మార్చి 12 : మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా కొట్టడంతో మొక్కుబడిగా సమావేశం జరిగింది. దుర్గిలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని సమస్యలపై చర్చ జరగాల్సి ఉండగా, కేవలం నీటి సమస్యపైనే జరగడంపై ఎంపీపీ యేచూరి సునీత శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు సమావేశానికి రాకపోవడమేంటంటూ అసహనం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, ఇన్‌చార్జి ఎంపీడీవో గుప్త, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోడ్ వచ్చేలోపు ఫ్లెక్సీలు తొలగించాలి

- ఎన్నికల నియమావళి అధికారి శంకరరావు

రెంటచింతల, మార్చి 12 : ఏ క్షణమైనా ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉందని, కోడ్ వచ్చే లోపే ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు అధికారి పెదప్రోలు శంకరరావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రాజకీయ నాయకుల విగ్రహాలకు తెల్లగుడ్డ కప్పడం లేదా గోనే సంచి అమర్చాలన్నారు. ప్రార్థనాలయాలలోకెళ్లి మత పరంగా ఓట్లను అభ్యర్థించడం పనికి రాదన్నారు.

నేడు మున్సిపల్ అత్యవసర సమావేశం

మాచర్ల టౌన్, మార్చి 12 : పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు చైర్మన్ మాచర్ల చిన ఏసోబు తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దు : జేసీ


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శ్యాం ప్రసాద్

మాచర్ల టౌన్, మార్చి 12 : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులకు సూచించారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో నిర్వహించాల్సిన పనులపై వివరించారు. విధులు సక్రమంగా నిర్వహించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబుల్ ఎంట్రీ ఓట్లు, డెత్ ఓట్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తదితర వాటిపై తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఖర్చుల సమీక్షా అధికారి నాగశ్రీనివాసరావు, తహసీల్దార్ మంజునాథరెడ్డి, ఏఎస్‌వో వేమూరి ప్రభాకరరావు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మతల్లికి బంగారు మంగళ సూత్రాలు సమర్పించిన భాష్యం ప్రవీణ్

అచ్చంపేట, మార్చి 12 : మండలంలోని మాదిపాడు అటవీ ప్రాంతంలో ఉన్న సత్తెమ్మ అమ్మవారికి తెలుగుదేశం పార్టీ నాయకుడు భాష్యం ప్రవీణ్, ఆయన సతీమణి లావణ్య బంగారు మంగళ సూత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆశీర్వచనాలతో వారిని ఆహ్వానించారు. ప్రవీణ్ మాట్లాడుతూ అవినీతి, సైకో పాలన పోయి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. అనంతరం మాదిపాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను పరిచయం చేసుకున్నారు.


సత్తెమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భాష్యం ప్రవీణ్ దంపతులు

టీడీపీ కూటమితోనే బీసీల సంక్షేమం : భాస్కర్

అమరావతి, మార్చి 12 : రాష్ట్రంలోని బీసీల సంక్షేమం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తోనే సాధ్యం అని టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. తెలుగుదేశం ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో 50 సంవత్సరాలు నిండిన బీసీలకు రూ.4 వేల పెన్షన్, చంద్రన్న బీమా ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల ప్రకటించి బీసీ డిక్లరేషన్‌కు హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ, జనసేన నాయకులు మంగళవారం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, కొమ్మాలపాటి శ్రీధర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు బనాయించడం జరిగిందని అన్నారు. బీసీ కార్పొరేషన్‌లు పెట్టి వాటికి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయకుండా వైసీపీ ప్రభుత్వం బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలా వీరబాబు, ఎన్.రాంబాబు, కె.వసంతరావు, శౌరయ్య, బి.వెంకటేశ్వరరావు, షేక్ జానీ, షేక్ బాబు, శేఖర్, బుజ్జి, కరిముల్లా, నరసింహరావు, గిరిధర్, ఎంపీటీసీ వీరబాబు, జనసేన నాయకులు రాయి సత్యనారాయణ, డేగల నాగేశ్వరరావు, బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, శివకుమారి, బాలరాణి, సరస్వతి పాల్గొని నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

పారుపల్లిలో కొనసాగుతున్న వైద్య శిబిరం


జ్వరంతో బాధ పడుతున్న మహిళకు సెలేన్ ఎక్కిస్తున్న వైద్య సిబ్బంది

క్రోసూరు, మార్చి 12 : మండలంలోని పారుపల్లిలో వైద్య శిబిరం కొనసాగుతుంది. గ్రామంలో జ్వరంతో అనేక మంది బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించామని, పరీక్షల కోసం పంపామని, అయితే ఇంత వరకు డెంగీ కేసులు నిర్ధారణ కాలేదని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాల అంకమ్మబాయి తెలిపారు. గ్రామం లో మంగళవారం 21 మందిని పరీక్షించామని, నాలుగు జ్వరాల కేసులు నమోదయ్యాయని చెప్పారు. ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వర పీడితులకు సెలేన్ బాటిల్స్ ఎక్కిస్తున్నామని, అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండటం, దోమ ల వ్యాప్తి అధికంగా ఉండటం వల్ల జ్వరాలు ప్రబలుతున్నాయని వైద్య సిబ్బంది తెలిపారు. పారిశుధ్య సిబ్బంది సహాయంతో తక్షణ చర్యలు చేపట్టినట్లు అధి కారులు వెల్లడించారు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్ళి కూడా వైద్య సేవలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మొత్తం మీద జ్వరాల పరిస్థితి అదుపులోనే ఉందని బాల అంకమ్మ బాయి తెలిపారు. ఆమెతో పాటు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్, హెల్త్ సూపర్‌వైజర్లు, శివుడు, సాంబశివరావు, ఏఎన్ఎం రాజేశ్వరి వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు చెప్పారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలి

- ఐద్వా రాష్ట్ర నాయకురాలు శ్రీనివాస కుమారి

క్రోసూరు, మార్చి 12 : కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర నాయకురాలు డీ.శ్రీనివాస కుమారి డిమాండ్ చేశారు. క్రోసూరులోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో మహిళలు, రాజకీయాలు అనే అంశంపై మంగళవారం జరిగిన చర్చాగోష్టిలో ఆమె మాట్లాడారు. మహిళా నాయకురాలు డీ అనూష అధ్యక్షత వహించారు. శ్రీనివాస కుమారి మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని, మహిళల భాగస్వామ్యం పరిపాలనలో ఎంతో అవసరమన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గద్దె ఉమశ్రీ మాట్లాడుతూ ఢిల్లీ రైతాంగ పోరాటంలో మహిళలు కూడా ఎక్కువగా పాల్గొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. క్రోసూరు ప్రాజెక్టు అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు తగ్గట్టు అంగన్‌వాడీ జీతాలు పెంచకపోవటం, సుప్రీం కోర్టు ఉత్తర్వులు కూడా అమలు చేయకపోవటం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో పలు మహిళా సంఘాల నాయకులు గంజిమాల ఎలిసమ్మ, మెరీన, శ్యామల, పార్వతి, అంకమ్మ, జాన్‌బీ తదితరులు మాట్లాడారు.

నాగమల్లేశ్వరికి పోలీసు రక్షణ కల్పించాలి : యోహాన్

క్రోసూరు, మార్చి 12 : చిలకలూరిపేటకు చెందిన మాదిగ యువతి ఎద్దు నాగమల్లేశ్వరికి ప్రాణ హాని ఉన్నందున పోలీసు రక్షణ కల్పించాలని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి దుద్దుల యోహాన్ డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన గణేష్‌గౌడ్ ఆమెను ప్రేమించానని మోసం చేసి గర్భవతిని చేశాడని, పెళ్ళి చేసుకోవాలని ఆమె వేడుకోగా తక్కువ కులానికి చెందిన నిన్ను ఎలా చేసుకుంటానని అవమానించాడని, మానసికంగా హింసించాడని వారు అన్నారు. పోలీసులను ఆశ్రయించగా నామమాత్రపు కేసు నమోదు చేసి వెంటనే విడుదల చేశారని అన్నారు. బయటకు వచ్చిన గణేష్ గౌడ్ రాజీపడాలని, లేక పోతే చంపేస్తానని నాగమల్లేశ్వరిని వేదిస్తున్నాడని, అతని బెయిల్ రద్దు చేసి వెంటనే అరెస్టు చేయటంతో పాటు నాగమల్లేశ్వరికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. విలేకరులతో ఎస్సీ సెల్ నాయకులు పుల్లా బుల్లెయ్య, ఏలియా, ఎర్ర శ్రీను, ఏసుబాబు, బసవయ్య, పేరయ్య తదితరులు మాట్లాడారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

క్రోసూరు, మార్చి 12 : వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం క్రోసూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

జిల్లా పొదుపు, సహకార పరపతి సంఘం ఏర్పాటు



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ శివశంకర్, ట్రైనీ కలెక్టర్, అధికారులు

నరసరావుపేట రూరల్, మార్చి 12: కలెక్టర్ శివశంకర్ లోతేటి, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు పొదుపు, సహకార పరపతి సంఘంను మంగళవారం రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. నూతన సంఘంనకు అడహక్ కమిటీ చీఫ్ ప్రమోటర్‌గా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.బాలునాయక్, కార్యవర్గ సభ్యులుగా డీఆర్‌వో వినాయకం, ఏపీఎంఐపీ పథక సంచాలకులు ఆంజనేయులు, రోడ్లు, భవనాల శాఖ జిల్లా అధికారి రాజానాయక్, పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌ఛైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్సీ సుబ్బరాయుడు, మార్కెటింగ్ శాఖ ఏడీఏ సూర్యప్రకాష్‌రెడ్డి తదితరులను సంఘం సభ్యులుగా నియమించారు.

ఉపాధ్యాయులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత టీడీపీదే

● నరసరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న లావు, జీవీ, మక్కెన

వినుకొండ, మార్చి 12: ఉపాధ్యాయులకు 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత టీడీపీదేనని నర్సరావుపేట టీడీపీ ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాలులో మంగళవారం ఉపాధ్యాయులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత సమాజంలో మూడోస్థానం కలిగిన గురువులను కరోనా సమయంలో మద్యం దుకాణాల వద్ద డ్యూటీ వేయడం దుర్మార్గపు చర్య అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని, సమాజాన్ని గాడిలో పెట్టాలంటే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికే సాధ్యమన్నారు. కార్యక్రమంలో గోనుగుంట్ల లీలావతి, ఊడిగ గురవయ్య, రజని, రాఘవ, దారునాయక్, హెచ్ఎం అసోషియేషన్ నాయకులు శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్, ఆంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ మున్సిపాల్టీకి ఆరుకోట్ల అప్పు

● పనులు జరగవు, అప్పులు తీరవు ఏం చేయాలంటూ ఛైర్‌పర్సన్ ఆవేదన

వినుకొండ టౌన్, మార్చి 12: వినుకొండ మున్సిపాల్టీలో కౌన్సిలర్లు అడిగిన పనులు జరగవు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో చేసిన ఆరుకోట్ల అప్పు తీరదు. ఏం చేయాలంటూ మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ దస్తగిరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యలయ ఆవరణలో సాధారణ, అత్యవసర మున్సిపల్ సమావేశం డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముందుగా మున్సిపాల్టీలో కౌన్సిలర్ల వార్డు పరిధిలోని పనులు జరగకపోవడంతో కోరంకోసం ఎదురు చూడాల్సి వస్తుందని, మున్సిపాల్టీలో డబ్బులు లేవు పనులు కావు ఏం చేయాలి అంటూ మున్సిపల్ కమిషన్ తోట కృష్ణవేణిని కోరడంపై సభలో కౌన్సిలర్లు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సాధారణ సమావేశంలో 30అంశాలతోపాటు, అత్యవసర సమావేశంలో మరో నాలుగు అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు వార్డులో సమస్యల పై సభ దృష్టికి తీసుకురాగా కమిషనర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఆదాయానికి మించి అప్పులు ఉన్నాయని ఇప్పటికి 6కోట్లు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని జనరల్ ఫండ్ ద్వారా చేసిన అప్పులు చెల్లించాల్సి ఉందన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రజాప్రతినిధులు: వామపక్షాలు

వినుకొండటౌన్, మార్చి 12: రాజకీయ ప్రయోజనాలకోసం వరికపుడిసెల ప్రాజెక్టు శంకుస్థాపనలు, పనుల పర్యవేక్షణల పేరుతో పల్నాడు ప్రజలను మోసం చెయవద్దని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఎం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతారెడ్డిలు అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థాక సీపీఎం కార్యాలయం మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 70సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల నేపథ్యంలో ముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేయడం, 2023 నవంబరు 15న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరోసారి శంకుస్థాపన చేసినా, పనులు ప్రారంభించిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలు వస్తున్నాయని అటవీ ప్రాంతంలో పనులు ప్రారంభించాల్సి ఉండగా, కావాలని రైతుల పొలాల్లో పొక్లెయిన్ సాయంతో గుంటలు తీయించి మాచర్ల ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నర్సరావుపేట ఎంపీగా పోటీచేస్తున్న అనీల్‌కుమార్ యాదవ్ తదితరులు మంగళవారం హడావుడిగా పాపిరెడ్డి కుంట తండా వద్ద పనులు దగ్గరుండి పనులు చేయిస్తున్నట్లుగా నటిస్తున్నట్లు వారు తెలిపారు. క్యాబినెట్‌లో నిధులు కేటాయించకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని, పల్నాడు ప్రజలను మరోసారి మోసం చేయడమేమిటని అన్నారు.

ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

● ప్రత్యేక బృందాలు, కంట్రోల్ రూమ్ సిద్ధం
● కలెక్టర్ శివశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్, పక్కన డీఆర్‌వో వినాయకం

నరసరావుపేట, మార్చి 12: జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ఆయ బృందాలు విధులను నిర్వహిస్తాయన్నారు. జిల్లాలో 28 మండలాలకు సంబంధించి, ఎంపీడీవోలతో 34 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో ఎలక్షన్ అబ్జర్వర్ పేరుతో ప్రత్యేక సెల్ 24గంటలు పని చేసేలా ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్, సీల్డ్ లెటర్స్, ఎలక్షన్ సామగ్రి, ఆర్‌వో డైరీ ఇలా అన్నీ సిద్ధంగా ఉన్నాయన్నారు. నోటిఫికేషన్ విడులైన తర్వాత సీ విజిల్ యాప్ అందుబాటులోకి వస్తుందని దీనిని ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

13,255 ఓట్ల దరఖాస్తుల తిరస్కరణ

ఓటర్ల తుది జాబితాను జనవరి 22న ప్రకటించామని, అప్పటి నుంచి ఫామ్ 6, 7, 8లు 56,052 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 32,540 ఆమోదించామన్నారు. 6, 7 ఫారాలలో సరైన ఆధారాలు లేకపోవడం, సక్రమంగా సమర్పించక పోవడంతో 13,255 తిరస్కరించినట్లు తెలిపారు. 10,257 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిలో బీఎల్‌వోల వద్ద 7,263 ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను వారం లోపు సరి చూసి పరిష్కరించాలని ఆదేశించామన్నారు. నామినేషన్ ప్రక్రియ జరిగే ముందు రోజు వరకు ఓటు నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే వరికపూడిశలను ఎందుకు పూర్తిచేయలేదు

● పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

నరసరావుపేట టౌన్, మార్చి 12: వైసీపీ అధికారంలోకి రాగానే వరికపూడిశల పూర్తి చేస్తామని 2019లో హామీఇచ్చి ఎందుకు పూర్తి చేయలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం నరసరావుపేటలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అనుమతులు వచ్చి చాలా రోజులు అయిందన్నారు. రూ.14.61 కోట్లు అటవీశాఖకు కట్టమని ప్రభుత్వానికి వచ్చినా, ఆ డబ్బులు కట్టి పర్యావరణ అనుమతులు ఎందుకు తీసుకోలేదని అడిగారు. బూటకపు శంకుస్థాపన చేసి 117 రోజులు అయిందని, రూ.14.61 కోట్లు కట్టి ఎందుకు అనుమతులు తీసుకోలేదని, 117 రోజుల సమయం సరిపోలేదా అన్నారు. ఆరోజు చంద్రబాబునాయుడు వరికపూడిశలకు రూ 360 కోట్లు ఇచ్చినా మీరు ఖర్చుపెట్టలేదన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాలయు వచ్చాక అనుమతులు తీసుకొచ్చారన్నారు.

వరికపూడిశలపై చర్చజరుగుతోంది: ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

పల్నాడులో వరికపూడిశల ప్రాజెక్టు ఎవరు, ఎప్పుడు, ఏలా చేస్తారనే చర్చ జరుగుతుందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఏ ఎమ్మెల్యే ఏ ఎంపీ మాట్లాడినా అదే మాట్లాడుతున్నారని అన్నారు. ఈ చర్చ జరిగే మంచి వాతావరణం వచ్చిందన్నారు. వినుకొండ, గురజాల, మాచర్ల నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం రోజు వచ్చి ఏదో ఒక అర్జీ ఇచ్చి తాగునీటి సమస్య తీర్చమని అడుగుతున్నారన్నారు. వరికపుడిశల ప్రాజెక్టుకు రావాల్సిన అన్ని అనుమతులు ఏ ఆటంకం లేకుండా కేంద్రప్రభుత్వనుంచి అటవీ శాఖ అనుమతులు, దానికంటేముందు టైగర్ రిజర్వ్ అనుమతులు ఇవన్నీ కూడా వచ్చాయన్నారు. కాగా టీడీపీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే పట్టిసీమలా యుద్ధప్రాతిపతికన పూర్తిచేస్తారని చెప్పారు. సమావేశంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్, టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.లలిత్‌సాగర్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కిరణ్‌కుమార్, మాజీ ఎంపీపీ కె.కోటిసుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పౌరసత్వ సవరణ చట్టంను వెంటనే రద్దు చేయాలి

పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటేశ్వరరావు డిమాండ్

నరసరావుపేట టౌన్, మార్చి 12: కేంద్రలోని బీజేపీ మోడీ, అమిత్‌షా ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం సీఏఏని వెంటనే రద్దు చేయాలని పీడీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వై వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సీఏఏను అమలు చేస్తామని కేంద్రం ప్రకటించడాన్ని నిరసిస్తూ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రజా సంఘాల నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భగా వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు చందాల రూపంలో వచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలను చెప్పాలని బ్యాంకులను సుప్రీం కోర్టు ఆదేశించిన సందర్భంలో తమ పాపాల పుట్ట ఎక్కడ బద్ధలవుతుందో అన్న విషయాన్ని డైవర్ట్ చేయడానికి సీఏఏనే ఎజెండాలోకి బీజేపీ తెచ్చిందన్నారు. ప్రజలలో ముస్లిం వ్యతిరేక ప్రచారం చేయడం, హిందూత్వాన్ని రెచ్చగొట్టడంపై దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా, సీఏఏకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కే.కృష్ణ మాట్లాడుతూ దేశ ప్రజలను చిన్నాభిన్నం చేయడానికి హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం, ఓట్ల కోసం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

కార్యక్రమంలో భారత్ బచావో జిల్లా అధ్యక్షుడు వీ కోటనాయక్, ఎంఐఎం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, దరియావలి, పీడీఎం నాయకుడు నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షకార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, జీ రామకృష్ణ, పీకేఎస్ జిల్లా నాయకుడు కంబాల ఏడుకొండలు, పౌరహక్కుల సంఘం నాయకుడు చికెనం చిన్నా, కేఎన్‌పీఎస్ బ్రహ్మయ్య, పీడీఎం జిల్లా కార్యదర్శి జీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజేష్ నాయుడుకు మద్దతుగా నేడు బైక్ ర్యాలీ

చిలకలూరిపేట, మార్చి 12: మల్లె రాజేష్ నాయుడుకు చిలకలూరిపేట వైసీపీ అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని బుధవారం ఉదయం భారీ బైక్ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసినట్లు వైసీపీ వర్గాలు మంగళవారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. రాజేష్‌నాయుడుకు సంఘీభావంగా పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న ఆయన కార్యాలయం నుంచి ర్యాలీ బయలుదేరి, ప్రధాన వీధుల్లో నుంచి తిరిగి ఆయన కార్యాలయానికి చేరుకుంటుంది.

సహోద్యోగికి ఆర్థికసాయం

నరసరావుపేట లీగల్, మార్చి 12: పిడుగురాళ్ళలో విధులు నిర్వహిస్తూ గత ఏడాది జూన్ 3న అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి సాటి హోంగార్డులు అండగా నిలిచారు. హోంగార్డులు స్పందించిన తీరుపై పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మంగళవారం వారిని అభినందించారు. అనారోగ్యంతో మరణించిన హోంగార్డు మరియదాసు కుటుంబానికి తోటిహోంగార్డులు తమ ఒక్కరోజు వేతనమైన రూ.5లక్షలు చెక్కును ఇవ్వగా ఎస్పీ హోంగార్డు మరియదాసు భార్య రత్న కుమారికి అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ గాంధీ, ఆర్ఐ కృష్ణ పాల్గొన్నారు.

ఆటోలు డీ: ఒకరు మృతి, మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

నరసరావుపేట రూరల్, మార్చి 12: సత్తెనపల్లి-నరసరావుపేట ప్రధాన రహదారిపై నరసరావుపేట మండలం ములకలూరు వద్ద ఉన్న విజయలక్ష్మి టౌన్‌షిప్ సమీపంలో ఆటోను మరో ఢీకొన్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ప్రమాదంలో బిరుదు వెంకాయమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందింది. నరసరావుపేట రూరల్ ఎస్ఐ రోశయ్య తెలిపిన వివరాల ప్రకారం సత్తెనపల్లి మండలం కొమరపూడి గ్రామానికి చెందిన వారు ఆటోలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు నరసరావుపేటకు వస్తుండగా నరసరావుపేట మండలం ములకలూరు వద్ద ఎదురుగా వస్తున్న మరో ఆటో ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న బిరుదు వెంకాయమ్మ (60) తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందింది. మరో ఐదుగురికి గాయాలు కావడంతో నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. మృతురాలు కుమారుడు బిరుదు పోలు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ రోశయ్య తెలిపారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి : డీవైఈవో

వేల్పూరు (శావల్యాపురం) మార్చి 12: త్వరలో జరగనున్న కామన్ పరీక్షలకు పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డీవైఈవో వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని వేల్పూరు జడ్పీపాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. పది విద్యార్థులతో కొంత సేపు మాట్లాడి పరీక్షలకు సిద్ధమవుతున్న విధానాన్ని అడిగి తెలుసుకొన్నారు. పదిపరీక్షలలో నూరుశాతం ఉత్తీర్ణతలు సాధించేలా కృషి చేయాలన్నారు. మిగిలిన తరగతులలోని విద్యార్థులలో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. నోడల్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు, ఇన్‌చార్జి హెచ్ఎం రత్నలత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పీడీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పథకాలు'

వేల్పూరు (శావల్యాపురం) మార్చి 12: మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు ఉమ్మడి మినీ మేనిఫెస్టోను రూపొందించారని జడ్పీటీసీ పారా హైమావతి అన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు మండలంలోని వేల్పూరులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఇంటింటికీ తిరిగి ఆరుపథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు యేగినాటి తిరుపతిరావు, తెలుగు యువత బోయపాటి మహేష్, బొల్లా పేరయ్య, దొడ్డా ఏడుకొండలు, సాదినేని కృష్ణమూర్తి, పూరేటి శ్రీకాంత్, పావులూరి శ్రీనివాసరావు, ఎస్.శివప్రసాద్, జుంజు యోహాన్, మండల నాయకులు జి.విశ్వనాథం, వై.కోటేశ్వరరావు, జి. హనుమంతరావు, గోనుగుంట్ల ధనుంజయ్ పాల్గొన్నారు.

ఆసర చెక్కులు పంపిణీ

వినుకొండటౌన్, మార్చి 12: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్ చేయూతను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వినుకొండ మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ దస్తగిరి సతీమణి, కౌన్సిలరు షకీలా తెలియజేశారు. స్థానిక నర్సరావుపేట రోడ్డులోని జాషువా కళాప్రాంగణంలో 4వ విడత వైఎస్సార్ చేయూత కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి అధ్యక్షతన మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి సతీమణి షకీలా ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం సుమారు రూ.3.84కోట్ల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డీఈ వెంకయ్య, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మోదీ బహిరంగ సభను జయప్రదం చేయండి

● బీజేపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌బాబు

నరసరావుపేట రూరల్, మార్చి 12: పల్నాడు జిల్లాలో ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడి వద్ద జరగనున్న ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్ బాబు తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక నరసరావుపేట పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుదాకర్ బాబు అధ్యక్షతన నరసరావుపేట పార్లమెంట్ జిల్లా పదాధికారుల సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో బొప్పూడి వద్ద జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను జయప్రదంకు చర్యలు, ఏర్పాట్లపై చర్చించారు.

సిద్ధం సభతో టీడీపీ, జనసేన నేతల్లో వణుకు: గోపిరెడ్డి

రొంపిచర్ల, మార్చి 12: సిద్ధం సభతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన నేత పవన్ కల్యాణ్ గుండెల్లో వణుకు పుట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండలంలోని పరగటిచర్ల గ్రామంలో జరిగిన ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్‌తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని పొత్తులు పెట్టుకున్నా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.

ఇంట ఆడపిల్ల పుట్టకపోతే దురదృష్టంగా భావించాలి

● కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట రూరల్, మార్చి 12: ఇంట ఆడపిల్ల కలగకపోవడాన్ని ప్రతి ఒక్కరూ దురదృష్టంగా భావించాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ షాదీఖానాలో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలు యూటీఎఫ్, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ, ప్రజాతంత్ర మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ సృష్టికి మూలం అయిన మహిళ ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ మహిళా రక్షణకు చట్టాలు మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పల్నాడు జిల్లా జీసీడీవో డి.రేవతి మాట్లాడుతూ విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పెద్దిరాజు మహిళలకు సమస్ఫూర్తినిచ్చేలా అనేక ఉద్యమ గేయాలు పాడి అలరించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు గద్దె ఉమశ్రీ, జి.రజని, యూటీఎఫ్ నాయకురాలు బాగేశ్వరిదేవి, జి. మల్లేశ్వరి, కేపీ మెటిల్డాదేవి, సీఐటీయూ నాయకు లు ఆంజనేయనాయక్, బాలోత్సవాల కమిటీ పల్నాడు జిల్లా కార్యదర్శి కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డలో జనంలోకి జనసేన, టీడీపీ కార్యక్రమం

వినుకొండ, మార్చి 12: మండలంలోని నడిగడ్డ పంచాయతీ పరిధిలోని నర్సనాయునిపాలెం గ్రామంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను ఆధ్వర్యంలో జనంలోకి జనసేన, టీడీపీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలుచేసే మేనిఫెస్టోను ఇంటింటికి తిరిగి పంపిణీచేశారు. అనంతరం పంచాయతీ పరిధిలోని వీధిలైట్లు వెలగడం లేదని స్థానికులు నాగశ్రీను దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి పంచాయితీ పరిధిలో యానాదికాలనీ, నర్సనాయునిపాలెం, దొరయ్యపాకలు వెంకటరామయ్య పాకల్లో సుమారు వందకు పైగా ఉన్న స్థంబాలన్నింటికి వీధిలైట్లు వేయించారు. ఈ సందర్భంగా నాగశ్రీను మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి చేయకుండా అబద్ధాల ప్రచారాలు మాత్రం చేస్తూ ఉందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని, అభివృద్ధి మాత్రం చేసిన దాఖలాలు లేవన్నారు. ఏముఖం పెట్టుకొని గ్రామాల్లో ఓట్లుకోసం వస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో భవిష్యత్ బాగుపడాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ కూటమికి ఓట్లు వేయాలని ఈ సందర్భంగానే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరుక తెలిసిన వాడే ఎరుకుల

రాష్ట్ర ఏకలవ్య సేవా సమితి అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాస చక్రవర్తి

నూజెండ్ల, మార్చి 12: ఎరుక తెలిసిన వాడే ఏకలవ్యుడని రాష్ట్ర ఏకలవ్య సేవా సంఘం అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాస చక్రవర్తి అన్నారు. మండల కేంద్రం నూజెండ్లలో మంగళవారం ఏకలవ్యుడి విగ్రహం, ఏకలవ్య కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ ఏకలవ్యుడు ఏక సంతాగ్రహి అని, మహాభారతంలో ఏకలవ్యుడి ప్రస్థానం ప్రముఖమైనదన్నారు. నేడు అన్ని రంగాల్లో రాణించే విధంగా తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తయారు చేయాలన్నారు. ఏకలవ్యుడి విగ్రహం ఆవిష్కరించటం భావితరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో సేవా సంఘం నాయకులు మేడా గోపీ, పేరం ఏడుకొండలు, జిల్లా లగడపాటి వెంకటరావు, అమ్మిరెడ్డి అంజిరెడ్డి, మాజీ డీసీసీబీ ఛైర్మన్ గంగినేని ఆంజనేయులు, సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, ఒంగూరి ప్రసాదు, మందా వంకటరావు, పీ పుల్లయ్య, నూజెండ్ల ఏకలవ్య సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'రేపు ఢిల్లీలో జరిగే రైతు సమ్మెను విజయవంతం చేయాలి'

వినుకొండ టౌన్, మార్చి 12: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, వ్యవసాయ రంగానికి సబ్సిడీలు కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్, అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు తోట ఆంజనేయులు అన్నారు. స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని సీపీఐ ఎంఎల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తోట ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భారత దేశంలో వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయాలని సోమనాధ్ కమిషన్ సిఫార్సులు అమలుచేయాలన్నారు. ఆందోళన చేస్తున్న రైతు సంఘాలపై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులు అడిగిన సమస్యలను పరిష్కరించకుండా ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు కాల్పులు, లాఠి చార్జిలతో ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నాలు సాగిస్తున్నాయన్నారు. ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో జరిగే రైతు మహాపంచాయితీని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



గంగమ్మ తల్లి దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

శరత్ విడుదల కోసం ప్రత్యేక పూజలు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 12: మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ త్వరగా విడుదల కావాలని పట్టణంలోని గంగమ్మ తల్లి దేవస్థానంలో మంగళవారం టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కౌన్సిలర్ గంగా సుజాత మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయటమే లక్ష్యంగా జగన్‌రెడ్డి పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ దుర్మార్గపు పాలన పోయి ప్రజల పక్షాన పనిచేసే పాలన రావాలని, శరత్‌బాబు త్వరగా విడుదల కావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ జంగా వినాయకరావు తదితరులు పాల్గొన్నారు.

శరత్ అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 12 : మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. నల్ల కండువాలు ధరించి దీక్ష చేపట్టిన వారికి తెలుగుదేశం, జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తిపాటి కుటుంబంపై రాజకీయ వేధింపులు తక్షణమే ఆపాలని, శరత్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కళ్ళకు గంతలతో టీడీపీ నాయకుల నిరసన

జగ్గాపురం (యడ్లపాడు), మార్చి 12: రాష్ట్రంలో వైసీపీ నాయకులు అరాచక పాలన సాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అరెస్టును వ్యతిరేకిస్తూ మండలంలోని జగ్గాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కళ్ళకు గంతలు కట్టుకుని, ప్లకార్డులు చేతపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు పెట్టి దుష్ట రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. శరత్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గ్రామపార్టీ అధ్యక్షులు పోపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం

చిలకలూరిపేట అర్బన్, మార్చి 12: పట్టణంలోని 14వ వార్డులో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్-6 పథకాలను అందరికీ వివరించి జగన్ పాలనలో పెరిగిన నిత్యావసరాల ధరలు, అవినీతి, అరాచకాల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు, తన్నీరు గోపీ, మన్నెం నాగమల్లేశ్వరరావు, బత్తుల తిరుపతయ్య, గుంజి దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలగా నిలిపేందుకు కృషి చేయాలి

● గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి

నాదెండ్ల, మార్చి 12: జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా నిలిచేలా విద్యార్థులు ఫలితాలు సాధించాలని హైదరాబాద్ గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి అన్నారు. చిరుమామిళ్ళ గ్రామంలో నడికట్టు రామిరెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి ఒక మైలు రాయి వంటిదన్నారు. 10వ తరగతిలో వచ్చే ఫలితాలు భవిష్యత్తుకు మార్గాన్ని సుగమం చేస్తాయన్నారు. ఇష్టంగా కష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదన్నారు. పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తే గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు గర్వకారణంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ఉన్నత పాఠశాల, మోడల్ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని రామిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సుందరరావు, ప్రిన్సిపల్ ఝాన్సీరాణి, కే శ్రీనివాసరావు, పెద్దలు శివారెడ్డి, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమం, అభివృద్ధి టీడీపీ కూటమితోనే సాధ్యం'

నాదెండ్ల, మార్చి 12: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలిస్తేనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ, జనసేన నాయకులు పేర్కొన్నారు. మండలంలోని సాతులూరు, బుక్కాపురం గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో భాగంగా సూపర్-6 పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రక్షణ కల్పించటంతో పాటు కుల వృత్తుల వారిని ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. కాగా మాజీమంత్రి పుల్లారావు తనయుడు శరత్ అరెస్టును నిరసిస్తూ ప్లకార్డులు పట్టుకొని కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.శోభారాణి, టీడీపీ సమన్వయకర్త ఎన్.సదాశివరావు, జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టీడీపీ నాయకులు బీ సత్యనారాయణ, వసంతరావు, హరిబాబు, అల్లం రామారావు, శివయ్య, జయప్రసాదు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

15న విఘ్నేశ్వరస్వామి తిరునాళ్ళ

కారుచోల (యడ్లపాడు), మార్చి 12: మండలంలోని కారుచోల-గుత్తావారిపాలెం గ్రామాల మధ్య పీబీసీ కాలువ గట్టుపై ఉన్న విఘ్నేశ్వరస్వామి ఆలయ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం ఈ నెల 15న నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జునశర్మ తెలిపారు. 15న ప్రత్యేక పూజలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● నర్సరావుపేట డీఈఈ వెంకటేశ్వరరెడ్డి

శావల్యాపురం, మార్చి 12: సౌరశక్తిని వినియోగించుకొని విద్యుత్ బిల్లులు ఆదా చేసుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నర్సరావుపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భవనం వెంకటేశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇంటిపై సోలార్ ప్యానల్‌ను సౌరవిద్యుత్ ఉత్పత్తి అయ్యేలా అమర్చి, ఇంటిలోపల మీటర్‌ను అమర్చుతారన్నారు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో వినియోగదారుని వాడకంపోను మిగిలిన విద్యుత్‌ను విక్రయించే వెసులుబాటును ఉందన్నారు. నెలకు 150 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారు 1కిలోవాట్ రూఫ్‌టాప్ అమర్చుకోవాలని, ధర రూ.55వేల నుంచి 65వేలు ఉందని, దీనిలో రూ.30వేలు రాయితీ ఉంటుందన్నారు. నెలకు 150-300 యూనిట్లు విద్యుత్ వినియోగించేవారు 2కిలోవాట్ రూఫ్‌టాప్ అమర్చుకోవాలని, ధర రూ.1లక్ష నుంచి రూ.1.15లక్షలు ఉండగా దానిలో రూ.60వేలు రాయితీ ఉంటుందన్నారు. నెలకు 300యూనిట్లు పైన విద్యుత్ వినియోగించేవారు 3 కిలోవాట్ పైబడిన రూఫ్‌టాప్‌ను అమర్చుకోవాలని, ధర రూ.1.40లక్షల నుంచి రూ.4.60లక్షలు ఉండగా దానిలో రూ.78వేలు రాయితీ పోతుందన్నారు. దరఖాస్తుదారునికి నెలరోజుల్లో ప్రభుత్వం రాయితీని జమచేస్తుందన్నారు. రాయితీపోను మిగిలిన మొత్తానికి బ్యాంక్‌లలో రుణాన్ని కూడా పొందవచ్చన్నారు. ఏఈ గాంధీబాబు, ఎల్ఐలు ఏడుకొండలు, శివకాంత్ పాల్గొన్నారు.

15న మినీ జాబ్ మేళా

వినుకొండ, మార్చి 12: ఈ నెల 15 తేదీన గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు (ఏపీఎస్ఎస్‌డీసి) సిబ్బంది డి. జానీభాష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జానీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు జాబ్‌కోసం పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. పూర్తి వివరాలకోసం 9951214919, 9160200652 నెంబర్లను సంప్రదించాలన్నారు.